# కరీంనగర్ వార్త

సోమవారం 3, అక్టోబర్ 2022 16 పేజీలు




## గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



16వ పేజీలో...

## కళోత్సవాల జోష్



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో వైభవంగా మూడు రోజుల పాటు జరిగిన కరీంనగర్ కళోత్సవాలు అట్టహాసంగా ముగిసాయి. తారా ఆర్ట్స్ ఆధ్వర్యంలో మంత్రి గంగుల కమలాకర్ సహకారంతో వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచే కాకుండా ఉమ్మడి కరీంనగర్‌కు చెందిన కళాకారులు మూడు రోజుల పాటు సందడి చేశారు. ఆదివారం కరీంనగర్ కళోత్సవాలకు ముఖ్య అతిథిగా ఐటి శాఖ మంత్రి కెటిఆర్ హాజరయ్యారు. ఆయనకు అంబేద్కర్ స్టేడియం వద్ద సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కరీంనగర్ కళోత్సవాలను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.

- ముగిసిన కరీంనగర్ కళోత్సవాలు
- సందడి చేసిన వివిధ దేశ, రాష్ట్ర, జిల్లా కళాకారులు
- ముఖ్య అతిధిగా హాజరైన కేటీఆర్
- ప్రతి యేటా అన్ని జిల్లాల్లో కళోత్సవాల నిర్వహణ
- కళలకు పుట్టినిల్లు కరీంనగర్

2వపేజీలో...



## పట్టణాలలో, పల్లెల్లో ఆర్ఎంపీలదే రాజ్యం



గ్రామీణ ప్రాంతాలకు వారే దిక్కు

కనీస విద్య అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నారు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** పెద్ద డాక్టర్ల వద్ద కొన్ని రోజుల పాటు పనిచేస్తారు. చిన్నచిన్న జబ్బుల గురించి తెలుసుకొని సూది ఎలా వేయాలో తెలుసుకుంటారు. అంతేక ఇక డాక్టర్లుగా అవతారమెత్తుతున్నారు. ఆర్ఎంపీలు. వచ్చిరాని వైద్యంతో ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్నారు. చిన్న చిన్న జబ్బులకు చికిత్సలు చేస్తూ గిట్టుబాటు చేసుకుంటున్నారు. జ్వరం తగ్గకపోవడంతో వారిని ఒప్పందం చేసుకున్న ఆసుపత్రులకు సిఫార్సు చేస్తూ కమీషన్లు దండుకుంటున్నారు. సిరిసిల్ల పట్టణానికి వచ్చిన ఒక ఆర్ఎంపి డాక్టర్ ఒక నూతన కారు, ఒక బంగ్లా మరియు ఇంకొక నూతన గృహం నిర్మిస్తున్నట్లు సమాచారం. కరీంనగర్‌లో ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో పార్టనర్‌గా ఉన్నట్లు సమాచారం. ఒక ఎంబిబిఎస్ డాక్టర్ కంటే ఎక్కువగా ఆదాయం ఉందని తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువమంది అమాయకజనం ఉండటంతో వీరి వైద్య వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతోంది. కొన్ని సంవత్సరాలుగా ఎంతోమంది వీరి వైద్యానికి ఇబ్బందిపడ్డా వైద్యాధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేస్తే ఎంతోమంది నకిలీ డాక్టర్ల గుట్టురట్టవుతుంది.

2వపేజీలో...

## ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ ఎండి సజ్జనార్ వాహనం

- నలుగురికి గాయాలు

2 లో..



**పాలకుర్తి, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ ప్రయాణిస్తున్న కారు పాలకుర్తి మండలం ధర్మారం క్రాస్ రోడ్డు వద్ద శనివారం రాత్రి ఓ ఆటోను ఢీకొట్టింది. ఈ సందర్భంగా ఆటోలో ఉన్న ఇద్దరు తీవ్రంగా, మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో సజ్జనార్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. స్థానికుల వివరాల ప్రకారం రామగుండం మండలం మల్యాలపల్లికి చెందిన ఎగ్గె నాగరాజు, అతని భార్య లక్ష్మి, అంతర్గాం మండలం రాయదండికి చెందిన నూనె భూమయ్య, నూనె లక్ష్మి వారి సొంత ఆటోలో కరీంనగర్‌లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి బంధువులను పరామర్శించి రామగుండంకు తిరుగు ప్రయాణం అయ్యారు. ధర్మారం క్రాస్ రోడ్డు వద్దకు రాగానే వీరి ఆటోను వెనుకనుంచివచ్చిన సజ్జనార్ కారు ఢీకొట్టింది.

## బల్దియా ఆదాయానికి భారీ గండి?

- ఏటా కోటికి పైన నష్టం - చోద్యం చూస్తున్న యంత్రాంగం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నగర పాలక సంస్థ భారీ ఆదాయాన్ని కొల్పోతుంది. అధికారుల అలసత్వమా, లేక నాయకత్వ లోపమా అనేది స్పష్టత లేకపోయినా బల్దియా ప్రతి సంవత్సరం ఒక కోటి రూపాయలకు పైగా ఆదాయానికి ఖచ్చితంగా నష్టపోతుంది. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పశువుల అమ్మకానికి మార్కెట్ లేకపోవడం, మన బల్దియాకు పెద్ద ఎత్తున ఆర్థికంగా ఆదాయానికి గండి పడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు అన్ని మున్సిపల్ ప్రాంతాలలో ఉన్న ప్రముఖ ఆదాయం కల్పించే మేకల మార్కెట్ రామగుండంలో ఎందుకు నిర్వహించడం లేదనేది ఇక్కడ జవాబు లేని ప్రశ్న గా మిలిగిపోతుంది.



2 లో..

# కళోత్సవాల జోష్

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా ఐటిశాఖ మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణలో కెసిఆర్ మాట పవర్ ఎంతో కళాకారుల పాట కూడా అంత పవర్‌ఫుల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ యాసతో, బాషతోనే సినిమాలు హిట్టవుతున్నట్లు తెలుస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను గుర్తిస్తూ రాష్ట్ర సాంస్కృతిక సారధి సంస్థ ఏర్పాటు చేసి 574 మంది కళాకారులకు ఉద్యోగాలిచ్చి గౌరవించిందన్నారు. కరీంనగర్ కళోత్సవాల స్పూర్తితో మిగతా అన్ని జిల్లాలతో పాటు హైదరాబాద్‌లో ప్రతి యేటా తెలంగాణ కళాకారుల వైభవాన్ని చాటుతామని స్పష్టం చేశారు. కరీంనగర్ కేంద్రంగానే కెసిఆర్ ఎంపీగా అడుగుపెట్టి తెలంగాణ వాధం వినిపించాడని, ఇక్కడే అమరణదీక్ష చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని పేర్కొన్నారు. తెలుగు సినిమాలు దేశవ్యాప్తంగా ఎలా హిట్టవుతున్నాయో అదే విధంగా కెసిఆర్ పెట్టబోయే పార్టీ దేశంలో తొందర్లోనే హిట్టవబోతుందని, అందుకు అందరి ఆశీర్వాదం కావాలన్నారు. రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సింహగర్జన చేసిన గడ్డలో కరీంనగర్ కళోత్సవాలను విజయవంతంగా ముగించుకున్నామన్నారు. ఆధ్యాత్మికంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించ నున్నామన్నారు. కళలకు పుట్టినిల్లు కరీంనగర్ అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా కరీంనగర్ రూపురేఖలు మారడానికి కారకులు కెటిఆర్ అన్నారు. నటుడు శివారెడ్డి చేసిన మిమిక్రీ ప్రేక్షకులను నవ్వులు పూయించింది. గాయకుడు, సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్, గాయకులు వాణి ఉల్లాల, మధుప్రియ, స్వర్ణ, వడ్లకొండ అనిల్, అంతడుపుల నాగరాజులు తమ పాటలతో ఉర్రూతలూగించారు. తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాల, ఉద్యమ పాటలు, జానపద పాటలతో, కళాకారుల నృత్యాలతో అందరినీ అలరించారు. మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వ వస్తూనే తన ప్రత్యేకతను చాటుకుంది. జబర్దస్త్ ఫేం కొమురక్క తన మాటల చాతుర్యంతో ఆకట్టుకుంది. గోదావరి ఖనికి చెందిన బిగ్‌బాస్ ఫేం సోహెల్ కథ వేరుంటది అంటూ స్టేజీపై ఉర్రూతలూగించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సిపిటిసిలో హెలికాప్టర్ ద్వారా ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వచ్చారు. మంత్రి కెటిఆర్‌కు మేయర్ సునీల్‌రావు, జడ్పీ ఛైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అనిల్ గౌడ్ పలువురు కార్పోరేటర్లు స్వాగతం పలికారు. కార్యక్రమం అనంతరం కళాకారులను, అధికారులను, ప్రజాప్రతినిధులను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్, ఎంఎల్‌సి పాడి కౌశిక్‌రెడ్డి, ఎంఎల్‌ఏలు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్యామ్ ప్రసాద్‌లాల్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, సుడా ఛైర్మన్ జివి రామకృష్ణారావు తదితరులున్నారు.







# బల్దియా ఆదాయానికి భారీ గండి?

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రాంతంలో దాదాపు అతి పెద్ద ఎత్తున మేకలు, గొర్రెలు అమ్మకాలు జరిగే ప్రాంతంగా గోదావరిఖని సింగరేణి ప్రాంతంను చెప్పుకోవచ్చు. ఈ మేకలు ప్రతి రోజూ 300 నుంచి 500 మేకలు అమ్మకాలు జరుగుతాయి. అలాగే ఆదివారం నాడు పెద్ద సంఖ్యలో అంటే దాదాపుగా 1300 నుంచి 1500 వరకు మేకల అమ్మకాలు జరుగుతాయి. ఇంకా వీటితోపాటు పెద్ద పండుగలు దసరా, హోళీ లాంటి పండుగలతోపాటు రంజాన్, బక్రీద్ ఇలాంటి సందర్భాలల్లో గాకుండా పెండ్లీ సీజన్‌లలో కూడా వందలాది నుంచి వేల మేకలు అమ్మకాలు జరుగుతాయి. ఈ ప్రాంతంలో అమ్మకాలు జరిగే జమ్మికుంట మున్సిపాలిటీలో సంవత్సరానికి 80లక్షల రూపాయలు హైదరాబాద్‌లోని చర్లపల్లిలో సంవత్సరానికి మూడు కోట్ల రూపాయలు, జగిత్యాల సమీపంలోని రాజారాంపల్లిలో సంవత్సరానికి 50లక్షల రూపాయలు, వేంపల్లిలో సంవత్సరానికి 70లక్షల రూపాయలు, మంచిర్యాలలో 45లక్షల రూపాయలు ఇలా దాదాపు అన్ని మున్సిపాలిటీ ప్రాంతాలకు లక్షల రూపాయలు నుంచి కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. రామగుండం మున్సిపాలిటీ ప్రాంతానికి కోటి రూపాయలు, అంతకు మించిన ఆదాయం లభిస్తుంది. రామగుండం మునిసపల్ కార్పొరేషన్ అధికారులు మరి ఎందుకు ఈ ఆదాయ మార్గాన్ని విస్మరిస్తున్నారన్న వాధనలు విరివిగా వస్తున్నాయి. ఇక అధికారులే గాకుండా కార్పొరేటర్లు, మేయర్ ఆపై స్థాయి ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రముఖులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రామగుండంలో అత్యంత మేధావులు కూడా మున్సిపల్ నాయకత్వ బాధ్యలు నిర్వహించారు. ఈ మేకల మండి అత్యంత బహిరంగంగా బజారులో రోజు లక్షల రూపాయల వ్యాపారం కొనసాగుతుంది. మరి ఈ వ్యాపారం దాదాపుగా నాయకులు అందరికీ అవసరమైన వ్యాపారం కూడా మరి ఎవరూ ఎందుకు ఆలోచించడం లేదని పలువురు విస్మయం చెందుతున్నారు. ఈ వ్యాపారం కొంత మంది కొన్ని సామాజిక వర్గాలు మాత్రమే నిర్వహించడం గమనార్హం. మార్కెట్లో ఏ రకమైన వ్యాపారాలు జరుగుతాయి అనే అంశంపై వివరాలు సేకరించే వ్యవస్థ సైతం మున్సిపాలిటీలో ఉండటం అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికైనా ఇక్కడి ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు ఈ అంశం మీద చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటే మున్సిపాలిటీకి ఆదాయ మార్గం విపరీతంగా పెరిగే అవకాశాలున్నాయని పలువురు ప్రముఖులు భావిస్తున్నారు.



# పట్టణాలలో, పల్లెల్లో ఆర్‌ఎంపిలదే రాజ్యం

మొదటి పేజీ తరువాయి

**డాక్టర్లను దేవుళ్ళుగా భావిస్తారు...:** చిన్నపాటి ఇబ్బంది వచ్చినా వెంటనే డాక్టర్ అంటూ పరుగులు తీస్తారు. ఇది కొందరికి గిట్టుబాటు కలిగిస్తోంది. డాక్టర్ల వద్ద కొన్ని మాసాలపాటు పనిచేసి సూది ఎలా వేయాలో తెలుసుకుని గ్రామాలకు వెళ్లి వైద్యులుగా చెలామణి అవుతున్నారు. గ్రామాల్లో చిన్నచిన్న ఇబ్బందులతో వచ్చే వారికి వచ్చిరాని వైద్యం చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. మండల కేంద్రాలకు వెళ్లాలంటే 20 నుండి 30 కిలోమీటర్ల దూరం ఉండటంతో చాలామంది గ్రామానికి వచ్చే ఆర్‌ఎంపీలనే ఆశ్రయిస్తున్నారు. గ్రామాన్ని బట్టి ఆర్‌ఎంపీలు అక్కడ తిష్ట వేస్తున్నారు. పెద్ద గ్రామమైతే ఇద్దరు ముగ్గురు క్లినిక్‌లు తెరుస్తున్నారు. చిన్న చిన్న ఇబ్బందులతో వచ్చే వారికి తెలిసిన వైద్యం చేస్తూ రెండు చేతుల సంపాదిస్తున్నారు. జిల్లా పరిధిలో వందల మంది వరకు ఆర్‌ఎంపీలు వైద్యులుగా కొనసాగుతున్నారు. సిరిసిల ్ల పట్టణ పరిధిలో 60 నుంచి 70 పైగానే ఆర్‌ఎంపీలు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పేరున్న డాక్టర్ల వద్ద కొన్ని మాసాలపాటు పనిచేసి గ్రామాలకు వెళ్లి డాక్టర్లుగా చెలామణి అవుతున్నారు. తానో పెద్ద డాక్టర్‌గా చెప్పుకుంటూ రోగులను మోసం చేస్తున్నారు. దర్జాగా ఉండటంతో చాలా మంది పెద్ద డాక్టర్లని భావిస్తున్నారు. గ్రామాల్లో కొందరిని మచ్చిక చేసుకుని తిష్ట వేస్తున్నారు. ఏదైనా ఇబ్బంది వస్తే వాళ్ల వీరికి సహకారం అందిస్తున్నారు.

**పెద్దాసుపత్రులతో ఒప్పందాలు...:** గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్‌ఎంపీలు మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో ఉండే పెద్దాసుపత్రులతో ఒప్పందాలు చేసుకుని రోగులను అక్కడికి పంపించి కమీషన్లు దండుకుంటున్నారు. రోగం ముదిరిపోయిందని పెద్దాసుపత్రికి వెళ్తేనే నయమవుతుందని రోగులకు భయం పుట్టిస్తారు. వాళ్ల చెప్పిన ఆసుపత్రులకు వెళ్తే వెంటనే నయమవుతుందని భరోసా కూడా ఇస్తున్నారు. తమ ఊరి డాక్టర్ చెప్పడంతో చాలా మంది నమ్ముతున్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత గాని అసలు విషయం తెలియదు. టెస్టుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. వీలైతే ఆసుపత్రిలో జాయిన్ చేసుకుని ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారు. కరోనా వచ్చిన తర్వాత చాలామంది చిన్నపాటి ఇబ్బంది వచ్చినా వెంటనే డాక్టర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. రోగం ముదిరిన తర్వాత ఇబ్బందులు వస్తాయనే భయం పెరిగిపోయింది. ఇది డాక్టర్లకు కలిసి వస్తోంది. తాను చెపి ్పన ఆసుపత్రికి వెళ్తే ఖర్చు తక్కువ అవుతుందని హామీలు కూడా ఇస్తున్నారు. అక్కడికి వెళ్తే గాని తెలియడం లేదు అసలు కథ. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్‌ఎంపీలు వైద్యం చేస్తూ రెండు చేతుల సంపాదిస్తున్నారు. రహస్యంగా బెడ్లు వేసి వైద్యం చేస్తున్న విషయం అందరికీ తెలుసు. కానీ వైద్యాధికారులకు మాత్రం చూసీ చూడటన్లు వ్యవహరిస్తున్నారు. పలు ప్రాంతాల్లో కనీసం పది పాస్ కాని వాళ్ల కూడా ఆర్‌ఎంపీలుగా అవతారమెత్తి రెండు చేతులా సంపాదించుకుంటున్నారు. గ్రామాల నుంచి వచ్చి ఆర్‌ఎంపీలుగా అవతారమెత్తుతున్నారు. ఎంబీబీఎస్ డాక్టర్ల వద్ద అంతా రోగుల సందడి ఉండదు. కానీ ఆర్‌ఎంపీల వద్ద సందడి కనిపిస్తోంది.

**నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు హాస్పిటల్ నడిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు**



నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న క్లినిక్‌లు, ల్యాబ్‌లపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో వైద్యాధికారులు తనిఖీలు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా తనిఖీలు జోరుగా సాగుతున్నాయి. జిల్లా పరిధిలోని, రెవెన్యూ డివిజన్ల పరిధిలో దాదాపుగా 80 శాతం మేర తనిఖీలు చేశారు. సిరిసిల్ల జిల్లాలో ఇప్పటి వరకు ప్రైవేటు హాస్పిటల్లో పర్మిషన్, కనీస సౌకర్యాలు లేకపోవడంతో 15 హాస్పిటల్స్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశామని జిల్లా వైద్యాధికారి సుమన మోహన్‌రావు తెలిపారు. వారం పదిరోజుల గడువు కూడా ఇస్తున్నారు. అప్పటికీ సౌకార్యలు కల్పించకపోతే, పర్మిషన్ తీసుకోకపోతే మాత్రం సీజ్ చేయనున్నారు. తనిఖీలు ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో కొందరు నకిలీ డాక్టర్లు పేర్లు మార్చుకుని క్లినిక్‌లు నడుపుతున్నారు. పేరు ఒకరిది ఉండగా అక్కడ పనిచేసేవాళ్లు మరొకరు ఉంటున్నారు. ప్రైవేటు హాస్పిటల్ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుండడంతో దడ ప్రారంభమైంది. కనీస సౌకర్యాలు లేకపోయినా, కనీస విద్యార్హతలు లేకపోయినా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో సిరిసిల్ల జిల్లా వైద్య బృందాలు తనిఖీలు ముమ్మరం చేసింది.

# ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ ఎండి సజ్జనార్ వాహనం

మొదటి పేజీ తరువాయి

దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నాగరాజు, లక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. భూమయ్య లక్ష్మికి స్వల్పంగా గాయాలు అయ్యాయి. వెంటనే వారిని హైవే అంబులెన్స్ ద్వారా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి, అటు నుంచి కరీంనగర్‌కు తరలించారు. ఈ ఘటనలో సజ్జనార్ కుడి చేతికి స్వల్పంగా గాయం అయ్యింది. ఫోర్‌లైన్ రహదారిపైన ఆటో ఒక్కసారిగా అడ్డు రావడం వలనఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న బసంతనగర్ ఎస్‌ఐ శివానీ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు.

## బిజెపి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు

రామడుగు, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సేవాపక్షంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల బూత్‌లలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవరెడ్డి, మండల అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్‌గౌడ్, ఉప్పు రాంకిషన్, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొలపురి రమేష్, ఎంపిటిసి సభ్యులు మోడీ ర వీందర్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్, ఓబిసి మోర్చా అధ్యక్షుడు పురంశెట్టి చంద్రమౌళి, బండారి శ్రీనివాస్, పల్లపు చిరంజీవి తదితరులున్నారు.

## యువకుల రక్తదానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన ముగ్గురు సేవాదళ్ సభ్యులు రక్తదానాలు చేసి ముగ్గురు ప్రాణాలను కాపాడినట్లు సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు తెలిపారు. మెట్‌పలి ్ల పట్టణంలోని తిరుమల ఆస్పత్రిలో సాయి అనే వ్యక్తికి బి-పాజిటివ్ రక్తాని ్న శ్రీరాముల అక్షయ్, కోరుట్లలోని వైష్ణవి ఆస ్పత్రిలో గంగరాజు అనే రోగికి ఓ-పాజిటివ్ రక్తాన్ని అన్నాడి ప్రశాంత్, స్థానిక తిరుమల ఆస ్పత్రిలో సాయికుమార్ అనే వ్యక్తి బి-పాజిటివ్ రక్తాన్ని బెజ్జారపు ప్రవీణ్‌లు రక్తదాన ం చేశారు. కాగా రక్తదానం చేసిన వారిని ఆస్పత్రి వైద్యులు, రోగి బంధువులు, సేవాదళ్ అధ్యక్షుడు, సభ్యులు అభినందించారు.

## బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నా ఎల్‌ఎమ్‌కొప్పుల ట్రస్ట్ చైర్మన్

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్ గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో ఎల్ఎమ్ కొప్పుల ట్రస్ట్ చైర్మన్, మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా స్నేహలత మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పండుగలకు ప్రాధన్యత ఇస్తుందన్నారు. బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించు కోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, మద్దులపల్లి ఎంపిటిసీ సభ్యులు గుర్రం స్వాతి, మాజీ సర్పంచ్ ఒరుగంటి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## చాకుంటలో ఫించన్ల పంపిణి

చొప్పదండి ప్రబాతవార్త:



మండల పరిధిలోని చాకుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఫించన్లను పంపిణి చేశారు. ఈ మేరకు సర్పంచ్ పెద్ది శంకర్ ఎంపిటిసి గోపు మంగ లబ్దిదారులకు ఫించన్ ధృవీకరణ పత్రాలను అందజేశారు. అర్హులైన వారికి రాష్ట్రప్రభుత్వం ఫించన్లను మంజూరు చేసిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భవాని లబ్దిదారులు గ్రామస్తులు పాల్గోన్నారు.

## మహాత్ముడికి ఘన నివాళులు

రామడుగు, ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సంధర్భంగా మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో బిజెపి పార్టీ శక్తి కేంద్ర ఇంచార్జి ఉప్పు రాంకిషన్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని శ్రీ సీత రామచంద్ర స్వామి దేవాలయ ఆవరణలో వివిధ బూత్ కేంద్రాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి కళ్లెం వాసుదేవరెడ్డి, శక్తి కేంద్ర పరిశీలకులు ఎడమ సత్యనారాయణరెడ్డి, జాతరగొండ ఐలయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు వెల్ముల రమేష్, బిజెపి నాయకులు ఎల్కపల్లి కుమార్, ఉప్పు రవీందర్, బూత్ అధ్యక్షుడు చింతల తిరుపతి, ఆవుదరి శేఖర్, గాండ్ల లచ్చయ్య, బూత్ అధ్యక్షులు కంకణాల ఆనందం అమిరిశెట్టి సురేష్, జిట్టా రాజు ఏముండ్ల సాగర్, కంకణాల మోహన్ నాయకులున్నారు.

## ఆలయం చుట్టూ పోలీస్ బందోబస్తు, ప్రత్యేక్షమైన మాజీ ఎమ్మెల్యే

### - అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల, ప్రభాత వార్త:



ఇసుక కాంట్రాక్టర్ల వద్ద ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి కమీషన్లు తీసుకుని అక్రమ దందాకు సహకరిస్తున్నడని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాదయాత్రలో ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవస్థానం లింగంపై ప్రమాణం చేసి నిజాయితీ నిరూపించుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి సవాల్ చేశారు. ఏసిపి సాదుల సారంగపాణి సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయం చుట్టూ పోలీస్ బందోబస్తు పోలీసులకు దొరకకుండా మండలంలోని పలు గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు వేరే ప్రాంతాలలో తలదాచుకున్నారు. ఆలయం ముందు ప్రత్యక్షమైన మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఇసుక కాంట్రాక్టర్ల దగ్గర కమీషన్లు తీసుకోలేదని, ఓదెల మల్లిఖార్జున స్వామి దేవస్థానం లింగంపై ప్రమాణం చేయటానికి వచ్చిన విజయ రమణారావును చూసి అవ్వక్కయిన పోలీస్ సిబ్బంది మాజీ ఎమ్మెల్యే నివారించేందుకు ప్రయత్నం చేశారు. ఓదెల దేవస్థానానికి మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చిన నన్ను అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. విజయ రమణా రావు మాట్లాడుతూ.... నేను ఎలాంటి కమీషన్లు తీసుకోలేదని, శ్రీ మల్లిఖార్జున స్వామివారి చిత్రపటానికి ప్రమాణం చేసి నిజాయితీ నిరూపించుకున్నానని ఎమ్మెల్యే దాసరి మీరు మల్లిఖార్జున స్వామి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేసి మీ నిజాయితిని నిరూపించుకోవాలని అక్రమ అరెస్టులు సరైనది కాదని వారు తీవ్రంగా ఖండించారు. ఏసిపి సారంగపాణి, సిఐ ఇంద్రసేనారెడ్డి వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## టిఆర్ఎస్ నాయకుల అరెస్టు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుండడంతో ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఇసుక కాంట్రాక్టర్ల వద్ద కమీషన్లు తీసుకున్నారని ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయానికి ఆదివారం వచ్చిప్రమాణం చేసి నిజాయితీ నిరూపించుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు సవాల్ విసిరగా ఇందులో భాగంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి మద్దతుగా ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయానికి టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు అధికసంఖ్యలో బయలుదేరగా ఏసిపి సాదు సారంగపాణి, సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనా రెడ్డి ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో తరలించారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే విజయ రమణరావు చేసిన వ్యాఖ్యలపై సరైనవి కావని, గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి అని వారన్నారు.

# నేరాలు-దారుణాలు

## రంగంపేటలో చండీయాగం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండలం రంగంపేటలో ఆదివారం అమ్మవారు సరస్వతి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా తల్లితండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసాన్ని నిర్వహించారు. ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో చండీయాగాన్ని నిర్వహించారు. వేప పండితుల మంత్రాల నడుమ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గిరిజనుల అభ్యున్నతికి కృషి

వీర్నపల్లి, ప్రభాతవార్త:



గిరిజనుల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోతు సురేష్‌నాయక్ అన్నారు. గిరిజన రిజర్వేషన్ పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ వీర్నపల్లి మండల కేంద్రంలో కేసీఆర్, కేటీఆర్ చిత్ర పటాలకు ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. 500 జనాభా ఉన్న తండాలను గ్రామాలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. తండాల అభివృద్ధికి సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కళావతి, సర్పంచులు పాటి దినకర్, సుజాత, నాయకులు కళ, శ్రీరాంనాయక్, భరత్, రమేష్, ఉస్మాన్, లింగమూర్తి, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఆర్య వైశ్య సంఘం, మున్సిపల్ చైర్మన్‌లు సంయుక్తంగా, కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేరుగా గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.గాంధీ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, ఆర్యవైశ్య సహాసభ జిల్లా అధ్యక్షులు చందా రాజు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కమీషనర్ కె సమ్మయ్య, ఆర్యవైశ్య మహాసభ హుజురాబాద్ డివిజన్ చైర్మన్ ఎరిమిల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులు యాదా సతీష్, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు అయిత మహేష్, నాయకులు అకినపల్లి మురళి, రమేష్, తిరుపతయ్య, కౌన్సిలర్లు పాతకాల రమేష్, రవికంటి రాజు, మద్ది లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగూరి సదయ్య, సారంగపాణి, సాయిని రవి సజ్జు, పట్టణ పురప్రముఖులు పాల్గొన్నారు.

# హింసా రాజకీయాలతో సాధించేది ఏమిలేదు

**- అహింసతో ప్రజల మనసులను గెలువగలం**
**- ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు**

మంథని - ప్రభాతవార్త



మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గం ద్వార రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించి స్వాతంత్ర్యాన్ని తీసుకవచ్చిన మహానీడుడని కొంతమంది రాజకీయనాయకులు నేడు హింసావాదంతో ముందుకు పోతున్నారని ఇలాంటి వారికి ప్రజలు తగిన విధంగా బుద్ధిచెపుతారని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం గాంధీ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ అహింసా మార్గంలో అందరి మనసులను గెలుచుకోవచ్చునని గాంధీ చూపిన మార్గం ప్రపంచంలో అందరికి వర్తిస్తుందన్నారు. ఇలాంటి గాంధీ మార్గాన్ని వీడి కొంతమంది నాయకులు హత్యారాజకీయాలు, హింసా రాజకీయాలు చేస్తున్నారని ఇలాంటి వారికి సమాజంలో మనుగడ ఉండదన్నారు. ప్రతి ఒక్కరు గాంధీ మార్గంలో నడుచుకోవాలని అహింసతో ఏదైన సాధించవచ్చునని ఆయన అన్నారు. అదేవిధంగా మాజి ప్రదాని లాల్‌బహాదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, కౌని ్సలర్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంత రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఒద్నాల శ్రీనివాస్, శశిభూషణ్‌కాచే, యెల్లంకి వంశీ, జంజర్ల శేఖర్, పేరవేన లింగయ్యయాదవ్, వేల్పుల పోచం, గోటికార్ కిషన్, బండారి ప్రసాద్, రాంరాజశేఖర్, లైశెట్టి రజిత రాజు, యూత్‌కాం గ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, ఎస్సీ సెల్ నాయకుడు మద్దెల రాజయ్య, మంథని సత్యం, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ పాల్గొన్నారు.




## నూతన పెన్షన్లను మంజూరుతో లబ్దిదారుల్లో ఆనందం

**- ఎక్లాస్‌పూర్ సర్పంచ్ సదానందం**

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రభుత్వం కొత్తగా మ ంజూరు చేసిన ఆసరాపెన్షన్లు మంజూరుకాగా వాటిని ఆదివారంం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ సర్పంచ్ చెన్నవేన సదానందం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన 107మందికి ప్రభుత్వం నూతన పెన్షన్లను మంజూరు చేసిందన్నారు. దసరా పండుగ సందర్భంగా కొత్త పెన్షన్లు మంజూరు కావటంతో లబ్దిదారుల్లో ఆనందోత్స హాలు వెల్లివిరుస్తున్నాయని ఆయన అన్నారు. దసరాకు ముందు పెన్షన్లను అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాట నిలబెట్టుకున్నాడని ఆయన అన్నారు. అదేవిదంగా అర్హులైన వారికి ఆసరా పెన్షన్ రానిపక్షంలో వారికి తిరిగి పెన్షన్ మంజూరు అయ్యేవిధంగా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పోస్టాఫీస్ ఉద్యోగి యుగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

కోనరావుపేట, ప్రభాతవార్త



జాతిపత మహాత్మా గాంధీ 153వ జయంతి వేడుకలను కోనరావుపేట మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం బాపూజీ చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలను నుంచి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఉప్పు సత్యగ్రహం చేసి, ఎన్నో పోరాటాలు చేసిన మహాత్మా గాంధీని స్మరించుకోవడం మనఅందరి బాధ్యత అన్నారు. ఇప్పటికి ఆయన ఆశయసాధనల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొట్టె రుక్మిణి, లింబయ్య, ప్రదీప్, రవీందర్‌రెడ్డి, నిత్యానందం, శోభన్, గోవర్ధన్, వినయ్‌లు పాల్గొన్నారు.

## ఉషాకిరణ్ జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

320జి వెంకట్రాది రీజియన్ చైర్మెన్ లయన్ ఉషాకిరణ్ జన్మదిన వేడుకలను పట్టణంలోని ఏసుకొనిగుట్ట ప్రాంతంలో ఆదివారం నిర్వహించారు. కోటి నవదుర్గ మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 2వందల మంది పేదలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు ఆడెపు కమల, కార్యదర్శి కనపర్తి రమ, కోశాధికారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం మంథని పట్టణంలో వివిధ పార్టీలు కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. స్థానిక గాంధీ చౌక్‌లోని గాంధీవిగ్రహానికి మున్సి పల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సత్యాగ్రహామే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మాగాంధీ అని అన్నారు. గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఆరెపల్లి కుమార్, స్థానిక కౌన్సిలర్ వికె రవితో పాటు కౌన్సి లర్లు పాల్గొన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు.

**గాజులపల్లి గ్రామంలో...**

గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని గాజులపల్లి గ్రామంలో సర ్పంచ్ కారెంగుల సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గాంధీ జయంతివేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ చూపి మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంల ఉపసర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ ్యలు, ప్రజలు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజి విగ్రహానికి భూమి పూజ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజి విగ్రహానికి సర్పంచ్ వనతడుపుల అంజయ్య అధ్వర్యంలో ఎంపీపీ తోట నారాయణ, రైతు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, సర్పంచుల జిల్లా ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్‌లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాపూజి నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాడని కోనియాడారు. ఈ కార్యక్రమంలో రుద్ర శ్రీనివాస్, జిల్లా ధనుజయ్, ఎంపీటీసీలు లతరమేష్, కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ సంకే రాకేష్, పీఏసీఎస్ చైర్మెన్ గడ్డం అదిరెడ్డి, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జాతిపిత మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి

కోరుట్ల, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మ గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరుట్ల మున్సి పల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్ అన్నారు. మున్సి పల్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను పట్టణంలోని ముత్యాలవాడలో గల మహాత్మగాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మహాత్మ గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని, శాంతి మార్గంలో దేశంలోని ప్రజలు యువత నగవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ మేనేజర్ శ్రీనివాస్, కౌన్సి లర్లు, నాయకులు లక్ష్మీనారాయణ, సజ్జు, రాజరెడ్డి, సానిటరీ ఇన్స్ పెక్టర్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

**గాంధీ, బహదూర్ శాస్త్రి సేవలు వెలకట్టలేనివి**

సా ్వతంత్ర్య పోరాటంలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చేపడుతున్న సేవలు వెలకట్టలేనివని కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మ గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకల సందర్భంగా వారి చిత్ర



పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి సా ్వతంత్ర్యం సాధించి పెట్టిన నాయకులలో అగ్రగణ్యుడు, ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపితయని గౌరవిస్తారని, సత్యాగ్రహం అతని ఆయుధంగా ధరించి భారతదేశానికి సా ్వతంత్ర్యం తెచ్చిన గొప ్ప మహానుబావుడు మహాత్మ గాంధీయని, భారతదేశ రెండవ ప్రధాన మంత్రిగా ఎన్నో సేవలందించి, భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్రదారియని కొనియాడారు.

## జైనబ్ కప్ సీజన్ 9టోర్నమెంట్ ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని అయిలాపూర్ రోడ్‌లోని కేరళ మైదానంలో జైనబ్ కప్ సీజన్ 9వ టోర్నమెంట్‌ను మున్సి పల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంచుతాయన్నారు. క్రీడాకారులంతా క్రమశిక్షణతో టోర్నమెంట్‌ను పూర్తి చేసుకోవాలని, ప్రతి ఆటలో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, కౌన్సి లర్ జిందం లక్ష్మీనారాయణ, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మోహిజ్, నాగరాజు, గఫార్, ఆనంద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# తెలంగాణలో టిఆర్ఎస్ పాలన అస్తవ్యస్తం

**తెలంగాణ నిరుద్యోగులకు అన్యాయం**

**కాంగ్రెస్ పార్టీలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ చేరిక**

**సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఏ స్థానికత ప్రాతిపదికన ఉద్యోగులు నిరుద్యోగులు,విద్యార్థులు పోరాటం చేసి ఆత్మ బలిదానాలతో సాధించుకున్న రాష్ట్రంలో స్థానికతను తుంగలో తొక్కి రాష్ట్రంలో ప్రభుత్వ పరిపాలన అస్తవ్యస్తంగా ఉన్నదని సిఎం కెసిఆర్‌కు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ పెద్దిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఆలోచన విధానంలో మార్పు వస్తుండడం సంతోషకరమని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో



ఫీజు రియంబర్స్‌మెంట్ ప్రవేశపెట్టి లక్షలాది మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్య అందు బాటులోకి తీసుకువచ్చారని అన్నారు. త్రిబుల్ ఐటీ బాసరాతో పాటు సాంకేతిక కళాశాలలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు.ప్రస్తుత టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం విద్యార్థులకు నాణ్యమైన బోధన,భోజనం కూడా అందించడంలో శ్రద్ధ చూపడం లేదని జీవన్ రెడ్డి ఆరోపించారు.టిఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ యూనివర్సిటిలను ప్రోత్సహిస్తున్నారని,తెలంగాణ విద్యార్థులకు,రిజర్వేషన్ల విషయంలో అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేట్ యూనివర్సిటీలో కేవలం 25 శాతం మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తాయని మిగిలిన 75 శాతం సీట్లను అంగట్లో అమ్మకానికి పెడతారని స్థానికత అంశమే కనుమరుగై స్థానికతను నిర్వీర్యం చేస్తున్న సిఎం కెసిఆర్‌కు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారుస్థానికులకు పారిశ్రా మికంగా, విద్యా పరంగా రిజర్వేషన్లు కల్పించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఇంది రాగాంధీ,రాజీవ్‌గాంధీ దేశ సమక్యత సమగ్రత కోసం పాటుపడితే ప్రస్తుతమున్న పార్టీలు అధికార దాహంతో మతవిద్వేషాలు రెచ్చగొట్టి దేశ ఐక్యతను దెబ్బ తీస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,పిసిసి సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,మున్సిపల్ మాజీ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి,మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజోద్దిన్ మన్సూర్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నేహల్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాటూపర్తి దేవేంధర్ రెడ్డి,కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్,మాజీ కౌన్సిలర్లు వీరబత్తిని శ్రీనివాస్,గాజుల రాజేంధర్,పుప్పాల అశోక్,కోర్టు శ్రీనివాస్, అల్లాల సరిత,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు,అల్లాల రమేష్‌రావు, ప్రభాకర్‌రెడ్డి,బాపురెడ్డి,భీరం రాజేశ్,ఇంజనీరింగ్ విద్యార్థి గ్రాడ్యుయేట్స్ పాల్గొన్నారు.

## బిసి జనాభా ప్రాతిపదికన 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*



బిసి జనాభా ప్రాతిపదికన 25 నుండి 50శాతం వరకు రిజర్వేషన్ కల్పించాలని బహుజన క్లాస్ టీచర్ అసోసియోషన్ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ అన్నారు. అదివారం నిర్వహించిన సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ ఎస్టిలకు అరు శాతం నుడి పది శాతం రిజర్వేషన్ పెంచినందుకు స్వాగతిస్తున్నాం అని అన్నారు.బిసి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని అన్నారు.అర్టికల్ 15(4),16(4)లో విద్యా ఉద్యోగాలలో ఎస్సి ఎస్టి ,బీసి రిజర్వేషన్ శాతన్ని జనాభా ప్రాతిపదికన పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షుడు లక్ష్మినారయణ,రాష్ట్ర కార్యదర్శి మల్లేశం, జిల్లా అధ్యక్షుడు పులి రామ్,గోపాల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు పూర్తి

**నిమజ్జనం పాయింట్లను పరిశీలించిన మేయర్**

*కరీంనగర్ కార్పోరేషన్, ప్రభాతవార్త:*



బతుకమ్మ వేడుకల్లో భాగంగా తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను నగర మేయర్ సునీల్‌రావు పరిశీలించారు. ఆదివారం నగరంలోని బతుకమ్మ నిమజ్జనం పాయింట్ ఘాట్లను సందర్శించి నగరపాలకసంస్థ ద్వారా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. నగరంలోని మానేరు డ్యాం ఆనకట్ల పరివాహక ప్రాంతంలోని మార్కండేయ నగర్, శివనగర్, సప్తగిరి కాలనీ, శ్రీనగర్‌కాలనీ, రాంచంద్రాపూర్ కాలనీ, కట్టరాంపూర్ గౌతమి నగర్, లేక్ పోలీస్ స్టేషన్, 9వ డివిజన్ పరిధిలోని మానేరు వాగు, గార్లకుంట తదితర బతుకమ్మ నిమజ్జనం పాయింట్లలో వసతులు, సౌకర్యాలను తనిఖీ చేసి అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాన్ని దేశానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకల నిమజ్జనానికి నగరపాలక సంస్థ అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మానేరు డ్యాం కట్ట సమీపంలోని అన్ని పాయింట్లతో పాటు గార్లకుంట, చింతకుంట నిమజ్జనం పాయింట్ల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 2 కోట్ల నిధులతో చక్కటి లైటింగ్, సౌండ్‌సిస్టం, అవసరమున్న చోట స్టేజీ నిర్మానం చేయడం జరిగిందన్నారు. సద్దుల బతుకమ్మను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పోరేటర్లు ఐలేందర్ యాదవ్, బుచ్చిరెడ్డి, దిండిగల్ మహేష్, చొప్పరి జయశ్రీ వేణు, ఆకుల నర్మద నర్సయ్య, తోట రాములు, మాజీ కార్పోరేటర్ వి.రమణ, స్థానికులు వరాల నారాయణ, డిఈ మసూద్ అలీ, వెంకటేశ్వర్లు, ఏఈ వాణి, నిఖిత తదితరులున్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

*ప్రభాతవార్త,గంగాధర*

గంగాధర మండలంలో గాంధీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో గాంధీజి చిత్ర పటానికి పూల మాల వేసి ఆయన దేశానికి చేసిన సేవలు కొనియాడారు. స్వాతంగ్ర్య కోసం అహర్నిశలు కృషి చేసి ప్రాణాలను సేతం తాకట్టు పెట్టి మహానీయుడని కొనియాడారు. గ్రామాలలోని గ్రామపంచాయితీలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కార్యాలయాలలో ధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లా యంత్రాంగం తీరు విస్తుగొలుపుతుంది

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో మూడు రోజులుగా నిర్వహించిన కరీంనగర్ కళోత్సవాల పేరిట జరుగుతున్న జిల్లా అధికార యంత్రాంగం దగ్గరుండి ఊడిగం చేయడం విస్తుగొలుపుతుందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సబ్యులు, నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, సిపి మొదలుకుని మున్సిపాలిటీ, క్రీడాశాఖ, పౌరసరఫరాల శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి యంత్రాంగం దగ్గరుండి అన్ని సమకూరుస్తూ ప్రభుత్వ కార్యక్రమాల మాదిరిగా నిర్వహించడం సిగ్గు చేటని విమర్శించారు. పేద మధ్యతరగతి ప్రజానీకానికి కనీసం అందుబాటులో ఉండని యంత్రాంగం ఓ ప్రైవేట్ కార్యక్రమానికి గత వారం రోజులుగా అన్నీ తామై దగ్గరుండి ఏర్పాట్లు చేస్తుండడం సరికాదన్నారు. ప్రభుత్వ నిధులను వెచ్చిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం వెనుక ఆంతర్యమేమిటో అర్ధం కావడం లేదని పేర్కొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా వీఆర్ఏల మౌనదీక్ష

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*



ఇల్లందకుంట మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె 70వ రోజు గాంధీ జయంతి కావడంతో మౌనదీక్షతో శాంతియుతంగా తమ నిరసనను తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇకనైనా వీఆర్ఏల పట్ల దురుసు స్వభావాన్ని మానుకొని గతంలో ఇచ్చిన హామీలైన పేస్కేల్ జీవో, అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు, వయసు పైబడిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలు తదితర అంశాలకు సంబంధించిన ఉత్తర్వులు అమలు చేసి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కోచైర్మన్ పంజాల జనార్ధన్, కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారి దర్గుల మధుకర్, సమన్వయ కర్తలు ఆడిచర్ల తిరుపతి, భోగం విష్ణువర్ధన్, మీనుగు సదానందం, భాషబోయిన రాజకొమురయ్య, పెనుకుల రాజమల్లు, కర్నె రమేష్, చింత కొమురయ్య, మాదాసు రమ, ధార కౌసల్య, చర్లపల్లి కవిత, గూడెపు కవిత, గుత్తికొండ లింగయ్య, గుత్తికొండ సంపత్, పర్లపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కొలిమికుంట, రాగంపేట గ్రామ పంచాయితి ఆవరణలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సర్పంచ్ తాళ్లపల్లి సుజాత గౌడ్ ఎంపిటిసి తోట కోటేష్ ఉపసర్పంచ్ సత్తు తిరుపతి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటి గ్రామ అద్యక్షులు సత్తు తిరుపతి, వార్డు సభ్యులు ఆకుల సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ సత్తు నర్సయ్య, కో ఆప్షన్ గంగ, మాజీ సర్పంచ్‌లు చొక్కల్ల కనుకయ్య, తోట ప్రభాకర్ రెడ్డి, సత్తు మోహన్, పోగుల రమేష్, మాచర్ల రమేష్, తిరుపతి, అంగన్‌వాడి ఉపాధ్యాయిని మల్లీశ్వరి లావణ్య, సిఏ లు సునిత, పలువురు మహిళలుప్రజలు రాగంపేటలో సర్పంచ్ మామిడి లత రాజేశం, వార్డు సభ్యులు గసికంటి సోనియ కుమార్, గోపు రమ జితేందర్ రెడ్డి, గడ్డ భూంరెడ్డి, యామ గంగరాజు, పంచాయితి కార్యదర్శి శ్రీకాంత్, అంగన్‌వాడి టీచర్ బి. సరోజన, విఒఏ ఎం. లత, ఉమాదేవి, తదితరులు పాల్గోన్నారు.

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు, పండ్లు పంపిణి

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*





ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీరామసాయి మానవసేవా చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు వృద్ధాశ్రమం నందుగల స్త్రీ-పురుష వృద్ధులకు చీరలు, టవల్స్, పండ్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ వృద్ధాశ్రమం మేనేజర్ పెద్ది రాజు రెడ్డి సమక్షంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# పల్లెల్లో పడకేసిన వైద్యం-ప్రజా ఆరోగ్యంపై పట్టింపేది

## -వ్యాధులతో పేదల జేబులకు చిల్లు, ఆసుపత్రులు ఫుల్లు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు విజృంభించి ప్రజలు అనారోగ్యంతో బాధ పడుతున్నారు. వాతావరణంలో మార్పులు, తీవ్ర ఉక్కపోత, కలుషితమైన నీరు వీటి ప్రభావం వల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడిన పట్టించుకునే నాథుడే లేడు. విషజ్వరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి కానీ సంబంధితాశాఖ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వర్షకాలం ప్రారంభానికి ముందే గ్రామాల్లో సంబంధితా శాఖాధికారులు అవగాహన కల్పిస్తూ, అవసరమైన చోట ఆరోగ్య క్యాంపులు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. గత కొద్ది రోజులుగా విషజ్వరాల బారిన పడి సర్కారు దవాఖానాలో వసతులు లేకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్ళి చికిత్స





పొందుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అలాగే వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య లోపంతో దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల లోపం వల్ల వ్యాధులు విజృంభించి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడడంతో ప్రజలు బెంబేలేత్తుతున్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీల వల్ల నీరు కలుషితమై వ్యాధులు ప్రబలడానికి ముఖ్య కారణమని చెప్పవచ్చు. గ్రామాల్లో ముఖ్యంగా అంతర్గత రహదారులపై గ్రామాల్లో గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలవడంతో పాటు మురికి నీరు రహ దారులపై ప్రవహించడంతో సీజనల్ వ్యాధులకు ముఖ్య కారణం అని కూడా చెప్పవచ్చు. ఇకనైనా సంబంధితాధికారులు గ్రామాల్లో పర్యటించి విషజ్వరాల నివారణ కోసం ప్రత్యేక వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**గ్రామాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం : పిహెచ్‌సి డా.వనజ, ఇబ్రహీంపట్నం**

సీజనల్ వ్యాధుల పట్ల ఇప్పటికే అన్ని గ్రామ పంచాయితీ పరిధిలలో అవగాహన కల్పిస్తూ వైద్యశిబిరాలు ఏర్పాటు చేశాం. అలాగే ఐదు గ్రామాల్లో వైద్య శిబిరాలతో పాటు రక్త పరీక్షలు



నిర్వహించి మందులు అందజేశాం. అలాగే నిత్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆసుపత్రిలో ఉంచుకుంటూ చికిత్సలు అందజేస్తున్నాం.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదివారం గాంధీజి 153వ జయంతి సందర్భంగా గాంధి చౌక్‌లోని గాంధీ విగ్రహానికి టిపిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్,మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ అశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వవ సమితి గడ్డం నర్సయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,కౌన్సిలర్లు నాయకులు శ్యామ్,మాన్య రవి తదితరులు పాల్గోన్నారు.

**- వైశ్య సంఘం అధ్వర్యంలో...**

అర్యవైశ్య సంఘం అధ్వరనయంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు.అదివారం 153వ జయంతి సందర్భంగా అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నాయకులు పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు .నాయకులు సత్తయ్య,రంగ రజేందర్,పబ్బ నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

-కాంగ్రెస్ అధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గాంధీజి 153వ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారయణ గాంధీ విగ్రహానికి పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,సూర దేవరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా, మా నాయకులను మన్నించు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :





మహాత్మా గాంధీ జయంతి, వర్ధంతిలు వస్తేనే జాతిపిత మహాత్మా గాంధీ గుర్తుకు వస్తాడు నాయకులకు లేదంటే ఇటువైపు కన్నెత్తి కూడా చూడరు మహానుభావులు. ఇందుకు ఉదాహరణ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు గతంలో ధ్వంసం చేయగా మహాత్ముని చేయి విరిగిపోయింది. అప్పటి నుండి మహాత్మా గాంధీ జయంతికి, వర్ధంతికి నాయకులు, అధికారులు పూలదండలు వేసి ఫోటోలకు ఫోజులు ఇస్తున్నారే తప్ప మరమ్మత్తులు చేయడం లేదు. ఆదివారం గాంధీ జయంతి పురస్కరించుకుని నాయకులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇంత వరకు బాగానే ఉన్న మహాత్ముని విగ్రహం శిథిలావస్థకు చేరిందని మరమ్మత్తులు చేయించాలని ఆలోచనే మరిచారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు మహాత్ముని విగ్రహానికి వెంటనే మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం

చొప్పదండి ప్రబాతవార్త:

మండలంలోని కాట్నపల్లి, కొనేరుపల్లి, సాంబయ్యపల్లి గ్రామాలలో ప్రధాని మోడి జన్మదినం సందర్బంగా సేవా పక్షంలో భాగంగా గాంధీ జయంతి సందర్బంగా బిజేపి పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు శక్తి కేంద్రం ఇంచార్జ్ గన్ను నర్సింహారెడ్డి ఆద్వర్యంలో బూత్ నెంబర్లు 161,162,163, 164,165,166 బూత్‌లలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. బూత్ వేరిఫికేషన్, స్వచ్ఛభారత్ ఇంచార్జీగా బిజేపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడి బాల్‌రెడ్డి హాజరై స్వచ్ఛభారత్‌లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్బంగా రోడ్లపై ఉన్న చెత్త చెదరాన్ని శుభ్రం చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ విన్నర్ అల్ ఫతేహ్ టీం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలో నిర్వహించిన షార్ట్ బౌండరీ క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్‌గా అల్ ఫతేహ్ టీం నిలిచింది. ఆదివారం రాయల్ ట్రేడర్స్ టోర్నమెంట్‌లో ఎనిమిది టీంలు పాల్గొనగా ఫైనల్స్‌లో అల్ ఫతేహ్ టీం, ఆల్ హుదా క్రికెట్ టీంలు తలపడగా అల్ ఫతేహ్ టీం విన్నర్‌గా నిలిచింది. కాగా రన్నరప్‌గా ఆల్ హుదా టీం నిలిచింది. విన్నర్, రన్నర్ టీంలకు రాయల్స్ ట్రేడర్స్ ఓనర్స్ ఎండి ఖుతుబోద్దిన్ పాషా, ఆజీమ్‌లు ట్రోఫి, మెడల్స్ అందజేవారు. కాగా ఫైనల్స్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ముజ్యు ఎంపిక కాగా మహ్మద్ షాకీర్ సిద్దికి హుస్సేన్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మసూద్ ఆలీ, ఎండి అజహర్ అలంఖాన్, షేక్ సాదక్, జావేద్, అలీం, తమీజ్, కమల్, సాదుల్ల, తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

### ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

కొడిమ్యాల ప్రభాతవార్త:



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం రోజున బతుకమ్మ సంబరాలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం సంజీవ్ గారు మాట్లాడుతూ మానవాళికి బతుకునిస్తున్న ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బతుకమ్మ పండుగను తెలంగాణ నేలపైన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. తర్వాత విద్యార్థినీలు బతుకమ్మ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా॥ పి. తిరుపతి, అధ్యాపకులు బాలకృష్ణరెడ్డి, నర్సయ్య, జయపాల్‌రెడ్డి, సుమన్, ప్రబాకర్, భాస్కర్, అనిల్, జయశీల, ప్రవీన్, బాలాజీసింగ్, ఆఫీస్ సిబ్బంది రవీందర్, రాజేశ్వరి, మొుండయ్య, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న దుర్గాదేవి శరన్నవరాత్రులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

దుర్గాదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని కోదండ రామాలయంలో, మార్కండేయ మందిరంలో, వాసవి కన్యకాపరమేశ్వరి, శ్రీలక్ష్మినృసింహాస్వామి ఆలయం, సుభాష్ యూత్, దుర్గాసేన, పలు కుల సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గాదేవి మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు వైభవంగా జరుగుతూన్నాయి. కాగా పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో దుర్గాదేవికి ఆర్డీఒ వినోద్‌కుమార్, తహసీల్దార్ నడిమెట్ల సత్య నారాయణలు పురోహితులు విధుమౌళిశర్మల సమక్షంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, సభ్యులు ముక్క పవన్, ర్యాగల శ్రీను, వాసవి దేవాలయ అధ్యక్షుడు ఎలగందుల తిరుపతి, శ్రీమాన్, పిప్పరి నవీన్, బాశెట్టి హరీష్, ఆనంద్, త్రిశక్తి ఆలయ కమిటి అధ్యక్షుడు ద్యావనపల్లి రాజరాం, సభ్యులు శ్రీనివాస్, బేతు భాస్కర్, ద్యావనపల్లి గణేష్, గుజ్జెటి శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్, పెద్ద ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో...**

పట్టణంలోని మున్నూరు కాపు యువసేన ఆధ్వర్యంలో దుర్గాదేవికి ఆదివారం మహిళలు పెద్ద ఎత్తున బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా ఇట్టి బోనాల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు సురభి నవీన్‌రావు, జువ్వాడి నర్సింగరావు, సాంబారి ప్రభాకర్, జలపతిరెడ్డి, జెట్టిలింగం, జెఎన్ సునీత వెంకట్‌లు పాల్గొన్నారు. ఈ కర్యాక్రమంలో కమిటి సభ్యులు దొనికెల నవీన్, జెట్టి లక్ష్మణ్, జెట్టి నరేంధర్, కార్తీక్, శ్రీనులు పాల్గొన్నారు.

## గాందీజి ఆశయ సాదనకు కృషి చేయాలి

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి ప్రబాతవార్త:



జాతిపిత మహత్మగాందీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని గాందీజి విగ్రహానికి జయంతి సందర్బంగా పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడుతూ మాట్లాడారు. నాటి స్వాతంత్ర్య ఉద్యమంలో గాందీజి సూచించిన మార్గంలో మనం స్వాతంత్ర్యాన్ని తెచ్చుకున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, దండె జమున క్రిష్ణ, మాదూరిశ్రీనివాస్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పబ్బ సత్యనారాయణ, నెరుమట్లమల్లేశం, కో ఆప్షన్ సభ్యులు షఫిక్ రహ్మాన్‌పాషా, కొల్లూరి ఆనందం, ఎండి జహీరోద్దిన్, వెల్మ నాగిరెడ్డి, వెల్మశ్రీనివాస్ రెడ్డి, కటుకం మల్లికార్జున్ తదితరులు పాల్గోన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక ఆసుపత్రిని సందర్శించి బుస్టర్ డోస్ వేసుకున్నారు.

# శాంతి అహింసల నిర్దేశకుడు గాంధీ : ఎమ్మెల్యే



పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శాంతి అసింహ మార్గాల నిర్దేషకుడు మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, పిఎసిఎస్ చైర్మన్ దాసరి చంద్రారెడ్డి, మాదిరెడ్డి నరసింహారెడ్డి, రైతు బంధు మండలాధ్యక్షుడు అనంతరెడ్డి, ఓదెల ఆలయ చైర్మన్ మల్లేషం, ఏఎంసి చైర్మన్ శంకర్ నాయక్, వైస్ ఎంపిపి రాజయ్య, టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# భరోసా సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు పండ్ల పంపిణీ



కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:
గాంధీ జయంతి, ఖైదీల దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని జైలులోని ఖైదీలకు భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా జ్యుడీషియల్ జడ్జి వాణి చేతుల మీదుగా ఖైదీలకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గత నాలుగేండ్లుగా గాంధీ జయంతి రోజు ఖైదీలకు పండ్లు పంపిణీ చేసినందుకు గాను జ్యుడీషియల్ జడ్జి వాణి, జైలు సూపరిండెంట్ సమ్మయ్యలు భరోసా సంస్థ అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సబ్‌జైళ్ల అధికారి కె.శ్రీనివాస్, జైలర్ పి.శ్రీనివాస్, బి.రమేష్, డిప్యూటీ జైలర్స్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.సుధాకర్‌రెడ్డి, ఎల్.రమేష్, లీగల్ ఎయిడ్ అడ్వకేట్ టి.మహేష్, భరోసాస్వచ్ఛంద సంస్థబాధ్యులు నలుమాచు జయప్రసాద్, తాటిపెల్లి సతీష్‌బాబు, ఇంపల్స్ కాలేజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల సమస్యలపై నిరంతర పోరాటం




పెద్దపల్లి, ప్రభాతవార్త:
అణగారిన వర్గాల సమస్యలపై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నిరంతరం పోరాడుతుందని సంఘం జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. ఆదివారం కెవిపిఎస్ 24వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన పెద్దపల్లిలో జెండా ఆవిష్కరించారు. కెవిపిఎస్ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్య సాధనకోసం ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ ఏర్పడిన నాటి నుంచి అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మొదుంపల్లి శ్రావణ్, జిల్లా నాయకులు గద్దల శేఖర్, గంగరాజు, శివాజీ, కె.సదయ్య తదితరులున్నారు.

## మహనీయుల త్యాగమే స్వేచ్ఛా స్వాతంత్ర్యం

### బాపూజీ, లాల్ బహదూర్‌శాస్త్రిలకు టిఎన్జీవోల జయంతి నివాళి



కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:
బానిసత్వం నుంచి విముక్తి కలిగించిన మహనీయుల త్యాగఫలితమే దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యమని టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, దారం శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం టీఎన్జీవోస్ భవన్‌లో బాపూజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింసలను ఆయుధాలుగా చేసుకున్న జాతిపిత మహాత్మాగాంధీ, జై జవాన్ జైకిసాన్ అని నినదించిన లాల్ బహదూర్ శాస్త్రిలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి కిరణ్ కుమార్‌రెడ్డి, రాగి శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, రామస్వామి, గిరిధర్‌రావు, అభిషేక్ రెడ్డి, జలాలొద్దీన్ అక్బర్, పవన్,శ్రీనివాస్, నర్సయ్య తదితరులున్నారు.

## ఘనంగా మహాత్మునికి జయంతి నివాళి



చందుర్తి, ప్రభాతవార్త
జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని అప్పుడే గాంధీజి కలలుగన్న స్వరాజ్యం వచ్చినట్లని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చందుర్తిలో గాంధీచౌక్‌లో ఆదివారం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటీష్ వారి బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసిన మహనీయుడని, కేవలం అహింస, సత్యాగ్రహం, సహాయ నిరాకరణ ద్వారానే బ్రిటీష్ వారిని తరిమికొట్టారని గుర్తు చేశారు. జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, ఎంపీటీసీలు పులి రేణుక సత్యం, మ్యాకల గణేష్, వనజ దేవస్వామి, గొట్టె ప్రభాకర్, కార్యదర్శి ఇందూరి మధు, బొజ్జ మల్లేశం, దారం చంద్రం, వెంకటేష్, అంజయ్య, భూమేష్, కృష్ణ, రవి, ప్రసాద్, రమేష్, సురేష్, కిషన్, రాజమౌళి, యాదగిరి, మౌలయ్య, జగన్, గోపి, నరేష్, నరేందర్, ప్రకాష్‌రావు, మురళి, బాలు, కనకరాజు, ప్రసాద్, శ్రీనివాస్, మగ్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ వెల్ఫేర్ అధ్యక్షుడిగా శాదల లక్ష్మణ్



ముస్తాబాద్, ప్రభాతవార్త
నామాపూర్ గ్రామంలో ఆదర్శ వెల్ఫేర్ అసోసియేషన్ (మాల సంక్షేమ సంఘం) అధ్యక్షుడిగా శాదల లక్ష్మణ్‌ను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఆరె వినోద్, కార్యదర్శిగా నలవెల్లి శరబందం, కోశాధికారులుగా ఆరె లక్ష్మీపతి, నలవెల్లి రాజం, ప్రచార కార్యదర్శిగా శాదల రాజనర్సు, సలహాదారుగా కర్నే హనుమంతు, కార్యవర్గ సభ్యులుగా మాదాసు శంకర్, సడిమెల శ్రీను, బత్తుల చంద్రయ్య, బిట్ల శివరాజం, ప్యారం లక్ష్మిలను నియమించారు. ఈ సందర్భంగా శాదల లక్ష్మణ్‌ను మండల అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్ పూలమాల వేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడిగా ఎన్నికైన శాదల లక్ష్మణ్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన సంఘ సభ్యులకు పెద్దలకు, సత్కరించిన శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. సంఘానికి యాభై కుర్చీలను హామీ ఇవ్వగా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రపంచానికి సరికొత్త పోరాట మార్గాన్ని చూపిన గాంధీజీ

### ఓసి సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు రామారావు



కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త
ప్రార్థన, అభ్యర్థన, సత్యాగ్రహి, శాంతియుత నిరసన అనే ఆయుధాలతో ప్రపంచానికి సరికొత్త పోరాట మార్గాన్ని చూపిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని రైతు ఉద్యమ నేత, సీనియర్ సిటిజన్, ఓసి సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు. ఆదివారం మహాత్మా గాంధీ 153వ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణ రాంపూర్‌లోని మహాత్ముని విగ్రహానికి నాయకులు, విద్యార్థులతో కలిసి పోలాడి రామారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రపంచ శాంతికి మార్గ నిర్దేశనం చేసిన బాపూజీ భారత జాతీయోద్యమంలో శాంతి అహింస మార్గంలలోనే దేశానికి స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మి పోరాడారని, అంటరానితనం, కుల, మత వర్గ వివక్షలేని సమ సమాజ స్థాపన కోసం అహర్నిషలు కృషి చేశారన్నారు గ్రామ స్వరాజ్యం పరిఢవిల్లితేనే భారతదేశం అభివృద్ధి చెందుతుందని ప్రగాఢంగా గాంధీజీ విశ్వసించారని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాలను ఆచరిస్తూ గాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన ఆవశ్యకత ఉందని, అప్పుడే మహాత్మునికి నిజమైన నివాళి అని పోలాడి తెలిపారు.

## ఘనంగా శ్రీదుర్గా భవానీ కుంకుమ పూజలు



ముస్తాబాద్, ప్రభాతవార్త
మండలంలోని ఆవునూరు గ్రామం గాంధీనగర్‌లో శ్రీదుర్గా భవానీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని దేవీ నవరాత్రులలో భాగంగా నెలకొల్పిన అమ్మవారి మండపం వద్ద ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు పుచ్చుకున్నారు. అధ్యక్షులు తోట ముత్తయ్య, ఉపాధ్యక్షులు ఎస్.వెంకట్‌రెడ్డి, క్యాషియర్ సద్ది సత్యంరెడ్డి, చిన్ని అంజిరెడ్డి అసోసియేషన్ సభ్యులు, పాల్గొన్నారు.

## ఘనంగా బండపల్లి దుర్గామాత పూజలు



చందుర్తి, ప్రభాతవార్త
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో కచ్చీరు వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవానీ దీక్షాపరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవరోజు అమ్మవారు సరస్వతీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా సంచార్ కొరియార్ అధినేత కోఆప్షన్ సభ్యులు గడ్డం రవీందర్‌రెడ్డి సుచరిత దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని గడ్డం రవీందర్‌రెడ్డి, సర్పంచ్ విజయ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ న్యాత విజయ జార్జి, ఉపసర్పంచ్ గడ ం శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కొండ బాలకృష్ణగౌడ్, మామిడి రాములు, ఏనుగుల లచ్చిరెడ్డి, మ్యాకల రాజు, మైపాల్, ముస్కు మల్లారెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

# గాంధీజి స్మరణతో పాటు వారి సందేశం ప్రతి ఒక్కరు అచరించాలి





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జీవితాన్ని,సత్యం అహింసల జీవనవ్రతంగా సాగించి తన జీవతమే తన సందేశంగా మలుచుకున్నా గోప్ప వ్యక్తి మహాత్మ గాంధీజి అని జిల్లా కల్టెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.వారిని నిత్యం స్మరించుకుంటూనే వారి అశయాలను అచరణలో పెడితేనే మహాత్ముడికి మనమిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.జాతిపిత మహాత్మ గాంధి 153వ జయంతి పురస్కరించుకుని జిల్లా



సమీకృత కార్యాలయంలో మహ్మాత చిత్రపటానికి జిల్లా కల్టెక్టర్ అనురాగ్ జయంతి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.అనంతరం గాంధి చౌక్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు ఆర్పించారు. కల్టెక్టర్ మాట్లాడుతూ గాంధీ పుట్టిన రోజుతో పాటు అంతర్జాతీయ అహింస దినోత్సవంను జరుపుకుంటున్నామని తెలిపారు.అహింస,సత్రగ్రహమనూ సిద్దాంతలను అచరించి విజయం సాధించి చూపటం ద్వారా ప్రపంచానికి సరికోత్త పోరు బాటును మహాత్మ గాంధి పరిచయం చేశారని పేర్కొన్నారు. సమాజం, నిర్మాణంకు గాంధీజి తపించేవారని అశయ సాధనకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో అర్‌డివో శ్రీనివాస్ రావు, డిపిఆర్‌వో మామిండ్ల దశరథం,మున్సిపల్ అరోగ్య ఉపకార్యనిర్వహక ఇంజనీర్ ప్రసాద్, ఎమ్మార్వో విజయ్ కుమార్ పాల్గొన్నారు.

**జడ్పి కార్యాలయంలో...:** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 153వ జయంతి సందర్భంగా జడ్పి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ పూల మాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈవో గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**17బెటాలియంలో..:** సర్దాపూర్ 17బెటాలియంలో గాంధి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గాంధిజి 153 జయంతి సందర్భంగా బెటాలియంలో గాంధీ చిత్రపటానికి బెటాలియం కమాడెంట్ సుబ్రమణ్యాం పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయుడు మహాత్మ గాంధీ

**- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:** శాంతియుతంగా సత్యాగ్రహం, అహింస మార్గాల ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయుడు జాతిపిత మహాత్మగాంధీ అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఆదివారం జాతిపిత మహాత్మ గాంధీ 153వ జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు చందా రాజు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటితో కలిసి జయంతి సందర్భంగా మహాత్మ గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బచ్చు భాస్కర్, ఆర్యవైశ్య మహాసభ హుజురాబాద్ డివిజన్ చైర్మన్ రాజేంద్రప్రసాద్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు యాదా సతీష్, జమ్మికుంట ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు అయిత మహేష్, యువజన సంఘం జిల్లా కోశాధికారి ఆకినపల్లి మురళి, ఆర్యవైశ్య సంఘాల నాయకులు బాదం రమేష్, గుండా తిరుపతయ్య, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు రావికంటి రాజు, మద్ది లావణ్యలతో పాటు పలువురు కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లు, మేనేజర్ భూపాల్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దాసరి వర్సెస్ మాజీ ఎమ్మెల్యే చింతకుంట

**- ఇసుక టెండర్ల వివాదం.. పరస్పర మాటల యుద్ధం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పొలిటికల్ వార్ మధ్య పెద్దపల్లి జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. సవాళ్లు, ప్రతిసవాళ్ల మధ్య వేడెక్కింది. ఓదెల మల్లిఖార్జున స్వామి సాక్షిగా రాజకీయాలు రాజుకున్నాయి. పెద్దపల్లి జిల్లాలోని మానేరు వాగు ఇసుక టెండర్ల వివాదం ఎమ్మెల్యే వర్సెస్ మాజీ ఎమ్మెల్యే మధ్య తీవ్ర దుమారం రేపింది. టిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య జరిగిన సవాళ్లు , ప్రతిసవాళ్లు పోలీసుల పహారా మధ్య జరిగిన సంఘటన ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పెద్దపల్లి జిల్లాలోని మానేరు వాగు ఇసుక టెండర్ల విషయంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డికి ముడుపులు ముట్టాయని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు చేసిన ఆరోపణలతో వివాదం మొదలైంది. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఎలాంటి అవినీతికి పాల్పడలేదని జిల్లా కేంద్రంలోని ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయానికి వచ్చి ఎమ్మెల్యే ప్రమాణం చేయాలని మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు డిమాండ్ చేశారు. దీంతో వివాదం రాజుకుంది. జిల్లా







కేంద్రంలో ఆదివారం పలు ప్రధాన కూడళ్లైన వ్యవసాయ మార్కెట్ కమిటీ, కమాన్ కూడలి వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. వెంటనే ఎస్సై రాజేశ్ కార్యకర్తలు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేశారు. అనంతరం కార్యకర్తలను తన సొంత కూచీకత్తుపై వదిలిపెట్టారు.ఈ నేపథ్యంలో మల్లిఖార్జున స్వామి ఆలయానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. అయితే ఆయన ఆలయానికి చేరుకుని ప్రమాణం చేశారు. అలాగే సవాల్ స్వీకరించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఓదెల మల్లిఖార్జున స్వామి టెంపుల్‌కు బయలుదేరగా పోలీసులు ఎమ్మెల్యే ఇంటి వద్దే అడ్డుకున్నారు. పోలీసులు రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోగా పోలీసులు వారిని ఆయా పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. పొలిటికల్ వేడి మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పెద్దపల్లి ఏసిపి సాదుల సారంగపాణి పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వైద్య ఆరోగ్య శాఖమంత్రి హరీష్‌రావును కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును ఆదివారం హైదరాబాద్‌లో వారి నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్బంగా జగిత్యాల వైద్య కళాశాలకు ఇంకా ఎక్కువ నిధులు ఇవ్వాలని అదే విధంగా నూతన పరికరాలు కూడా ఇవ్వాలని కోరడం జరిగింది.దాంట్లో ముఖ్యంగా కంటి వైద్యానికి సంబందించి మైక్రోస్కోప్ పరికరాలు ఆపరేషన్ థియేటర్ సరిగా లేదని దాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది.రక్తనిధి బ్లడ్ బ్యాంకులో డెంగ్యూ వచ్చినప్పుడు ఎస్డిపి అనగా సింగిల్ డోనార్ ప్లేట్లెట్ మెషీన్ (దాదాపు 20 లక్షల)ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులు ఎక్కువగా అవసరం ఉన్నదని,కొందరు వైద్యులను రాయికల్‌కు ధర్మపురి కూడా ఇస్తూ జగిత్యాల వైద్య కళాశాలకు సైతం ఎక్కువ మంది వైద్యులను నియమించాలని ఈ సందర్బంగా కోరడం జరిగింది.వినతి పత్రం పట్ల మంత్రి సానుకూలంగా స్పందించి వైద్యుల నియామకానికి,ఆసుపత్రి అభివృద్ధి పనులకు నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించగా ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.వెంట ప్లానింగ్ కమిషన్ చైర్మన్ రాజేశం గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రవేశపరీక్ష

**జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నతానియల్**



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** 2022-23 సంవత్సరానికి తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఐదు నెలల ఉచిత శిక్షణ కోసం నిర్వహించిన ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నతానియల్ తెలిపారు. ప్రవేశాల కోసం మొత్తం 422 మంది ధరఖాస్తు చేసుకోగా కరీంనగర్ పట్టణంలోని వివేకానంద డిగ్రీ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 304 మంది హాజరయ్యారని, 108 మంది గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

# ఎస్ఈ ఆఫీసులో గాంధీ జయంతి వేడుకలు

**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** టిఎస్ ఎన్‌పిడిసిఎల్ కరీంనగర్ ఎస్ఈ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఈ వి.గంగాధర్, డిఈలు రాంచందర్ రావు, రాజిరెడ్డి, చంద్రమౌళి, ఎస్ఏవో రాజేశం, ఏడీఈలు సుధీర్ కుమార్, కిరణ్‌కుమార్, రాజు, సంపత్‌కుమార్, మునీందర్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులున్నారు.

# జగిత్యాల ఓల్డ్ బస్టాండ్‌లో గల (శాంతి)ఆల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల ఆల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి,నరేంధర్ రెడ్డి విద్యార్థులకు అద్యాపకులకు బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ భావితరాలకు అవగాహన కల్పించడంలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ముందు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వార్డు కౌన్సిలర్స్ అనుమల జయశ్రీ పాల్గొని విద్యార్థులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే జీతంతో
# పాటు పెండింగ్ డిఏ విడుదల చేయాలి

**- ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**

*మంథని - ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో సంబరంగా ఆనందంగా జరుపుకునే సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇంతవరకు జీతాలు కూడ ఇవ్వకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తుందని వెంటనే సెప్టెంబర్ నెల జీతంతో పాటు పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను తక్షమే విడుదల చేయాలని ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులు తెలంగాణ ఉద్యమ సమయంలో పాల్గొని వారి సత్తాను చూపారని అదేవిధంగా వారికి పెండింగ్‌లోని మూడు డిఏలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు పెద్దపండుగ దసరా కావటంతో ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లాంచాలని ప్రతినెల 15నుండి 20వ తేదీలోపు జీతాలు ఇవ్వటం దారుణమన్నారు. వీరితో పాటు పెన్షన్‌దారులకు కూడ డిఏ పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నేడు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తీసిన 317జివోతో చాలా ఉద్యోగులు ఉపాధ్యాయులకు నష్టం జరిగిందన్నారు. ఈవిషయంపైన ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా వారికి న్యాయం చేసే విధంగా కమిటీని ఏర్పాటు చేయాలని సూచించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం ప్రకటించిన డిఏ కూడ ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని ఉదో ్యగులకు 1వ తేదీలోపు జీతాలు రాకపోవటంతో వారికి ఈఎంఐలు వివిధ రకాల లోన్లు చెల్లించుటకు ఇబ్బందిగా మారిందన్నారు. అదేవిధంగా పెన్షన్‌దారులకు 10,15వ తేదీల్లో పెన్షన్లు ఇవ్వటంతో వారికి ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రులకు వెళ్లటానికి ఇబ్బందిగా మారుతుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పండుగ సమయాల్లో ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించటం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి పండుగకు ముందుగానే ఉద్యోగులకు, పెన్షన్ దారులకు జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేవంలో భూపాలపల్లి డిసిసి అద్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సెగ్గెం రాజేశ్, పట్టణ అద్యక్షుడు పోలు శివ,కౌని ్సలర్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన్మంతరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, జంజర్ల శేఖర్, పేరవేన లింగయ్యయాదవ్, వేల్పుల పోచం, గోటికార్ కిషన్, బండారి ప్రసాద్, రాంరాజశేఖర్, లైశెట్టి రాజు, యూత్‌కాం గ్రెస్ అద్యక్షుడు ఎరుకల ప్రవీణ్, ఎస్సీసెల్ నాయకుడు మద్దెల రాజయ్య, మంథని సత్యం, జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాలకు ఆదిదేవత నవదుర్గాదేవి విద్యార్థులచే సరస్వతీ పూజ

**కొనసాగుతున్న దుర్గ శరన్నవరాత్రి ఉత్సవాలు**

*జగిత్యాల కల్చరల్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కాడేయ దేవాలయం ఆవరణలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి 7వ రోజు అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. ఆదివారం మహాపూజ, మంత్రపుష్పం, మూల నక్షత్రం సందర్భంగా విద్యార్థులచే సరస్వతీ పూజ జీవన లక్ష్మి బతుకమ్మ పూజ, నవ హారతులు, శతచండీ హావనం, కార్యక్రమంతో ప్రారంభంకాగా, అనంతరం అమ్మవారి సన్నిదిలో చిన్నారులకు సరస్వతీ పూజ అక్షరాభ్యాసం నిర్ణయించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, కార్యనిర్వాహక సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో అమ్మవారికి బోనాలు

*సారంగాపూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాల పండుగ నిర్వహించారు. సాయంత్రం మాతలు బోనాలు ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక నైవేద్యంగా దుర్గాదేవి మండపంలో సమర్పించారు. అంతకుముందు ఉదయం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, సర్పంచ్ ఎడమల జయలక్ష్మారెడ్డి, ఎంపిటిసి లావణ్యగంగాధర్, ఉపసర్పంచ్ రాజేశం పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘభవనంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చౌటపల్లి తిరుపతి పద్మశాలి సంఘం సభ్యులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి, గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతిలే ఆయుధాలుగా జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ చూపిన బాటలో నడవాలని, సత్యం, అహింసతో ప్రపంచానికి క్రొత్త దారి చూపిన మహాత్ముడు అని, 75వ స్వాతంత్ర్య వజ్రోత్సోవాల్లో భాగంగా గాంధీజి సినిమా పాఠశాల విద్యార్థులకు థియేటర్స్‌లో చూపించడం జరిగిందని తెలిపారు. గాందీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి దేశాన్ని ప్రగతి పథంలో నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ కోశాదికారి అంకం లింబాద్రి, అంకం లక్ష్మినారాయణ, జడల సమ్మయ్య, అందే లక్ష్మణ్, ఎల్లె రాజు, అంకమ్, అంజయ్య, ఆడపు సంజీవ్, ఎల్లె పవన్, అంకం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో చేప పిల్లలు వదిలిన ప్రజాప్రతినిధులు

*సారంగాపూర్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలోని పెద్ద చెరువులో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వం నుండి వచ్చిన చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడమల జయ లక్ష్మారెడ్డి, ఎంపిటిసి లావణ్యగంగాధర్, ఉపసర్పంచ్ రాజేశం, గంగపుత్ర సంఘం అద్యక్షులు జంబర్తి నర్సయ్య, ఉపాధ్యాక్షుడు బింగి రాజం, కోశాదికారి పాకాల గంగాధర్, బింగి నర్సయ్య, గంగపుత్ర కుల సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**- పాలిటెక్నిక్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించిన ఎమ్మెల్యే**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పాలిటెక్నిక్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యా లయం ఏర్పాటు చేయా లని, అదేవిధంగా రామగుండం కార్పొరేషన్ అభివృద్ధికి వంద కోట్ల నిధులు మంజూరు చేయాలని, ఇండస్ట్రీయల్ పార్క్ త్వరగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. వీటికి సిఎం కెసిఆర్ సానుకూలంగా స్పందించిన ఈ సందర్భంగా ఎమ్మెల్యే చందర్ చెప్పారు.

## త్వరలో అన్నలు రావడం ఖాయం

**ఎమ్మెల్యేలు, మంత్రులు తీరు మార్చుకోవాలని హితవు**

**ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాశ్‌రావు వ్యాఖ్యలు**

*కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:*



టిఆర్ఎస్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల తీరు మారకుంటే మావోయిస్టుల చేతిలో శిక్ష తప్పదని ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రుల అక్రమాలు, అవినీతికి అడ్డూ అదుపూ లేకుండా పోయిందన్నారు. రానున్న రోజుల్లో అన్నలు రావడం ఖాయమని తెలిపారు. కెసిఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడే మావోయిస్టులు ఆయనకు లేఖలు రాశారని, వారి బలం ఏంటో ఆయనకు బాగా తెలుసన్నారు. సమస్యలు వచ్చినప్పుడు అన్నలు వస్తారని ముందే చెప్పినట్లుగా పేర్కొన్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతమైన రామగుండం, చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యేలకు హెచ్చరికలు రావడమే అందుకు ఉదాహరణ అని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, మాఫియాలపై మావోయిస్టులు సీరియస్‌గా ఉన్నారని తెలిపారు. దాడి చేయాలనుకుంటే 10 నిమిషాల్లో పనిపూర్తి చేసి బార్డర్ దాటే అవకాశం ఉందని హెచ్చరించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఓ మంత్రి బావ రూ.8 కోట్ల ప్రాపర్టీని ఆక్రమించారని, అయినప్పటికీ అతనిపై సీఎం కెసిఆర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రతినిధుల అక్రమాలపై ఆధారాలు సేకరించి సీఎం కెసిఆర్‌కు పంపిస్తానని చెప్పారు.

## మహాత్మ గాంధీ జయంతి వేడుకలలో చిత్రపటానికి వినతి పత్రం

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలం హరిపురం గ్రామంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశానికి స్వాతంత్ర్యం కోసం ఆనాడు శాంతియుతంగా పోరాటం చేసి ఎంతో మంది అమరులైన సందర్భంగా వారి పోరాటం ఫలితంగా భారతదేశ స్వాతంత్ర్యం ఏర్పడిందని, ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు ఇచ్చి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నెలకు 25వేల పెన్షన్ ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పడుతుందని, ప్రతి తెలంగాణ ఉద్యమకారుని స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల చంద్రయ్య, గుండేటి కిట స్వామి, తోట రాజ కొమురయ్య, అసరి కొమురయ్య, గుండేటి మొండయ్య, పోచమల్లు, తుమ్మల సదయ్య, మాకోటి మల్లయ్య, రంగయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగడ్డలో దుర్గామాతకు పూజలు

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెరాస సీనియర్ నాయకులు ఏనుగు



మనోహర్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డిని అర్చకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొడిగె అనిల్‌గౌడ్, టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దారం రాజు, నాయకులు పుల్లూరి సాయికిరణ్, కత్తి రాజేశంగౌడ్, ఏరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సంతపూరి బాల్‌రెడ్డి, ఏరెడ్డి యశ్వంత్‌రెడ్డి, బండ సందీప్, కత్తి రాజాగౌడ్, నేతికుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడపల్లిలో శ్రమదానం

**చందుర్తి, ప్రభాతవార్త :**

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఆదివారం స్వచ్చ భారత్ కార్యక్రమాన్ని నిర్వ



హించారు. గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, గ్రామపంచాయతీ ఆవరణం, ప్రధాన రహదారులపై శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన రహదారులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, మహిళా సంఘం సీఏలు వినోద, లక్ష్మి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు రాధిక, పద్మ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు పూర్తి

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండలంలో సోమవారం జరిగే సద్దుల బతుకమ్మకు



గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో ప్రధాన వీధులను ట్రాక్టర్లతో చదును చేస్తున్నారు. బతుకమ్మ ఆటలు ఆడే వద్ద లెవలింగ్ చేశారు. గ్రామాల్లో వీధుల్లో, బతుకమ్మలు వేసే చోట చెరువుల వద్ద లైటింగ్ ఏర్పాటు చేశారు. మూడపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ముందు రైతు వేదిక వద్ద సర్పంచ్ చిలుక అంజిబాబు హైమాస్ లైట్లు ఏర్పాటు చేశారు. మిగతా గ్రామాల్లో కూడా గ్రామ సర్పంచ్‌లు బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## గవర్నర్‌ను సన్మానించిన జడ్పీటిసి

**చందుర్తి, ప్రభాతవార్త :**

బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా వేములవాడకు విచ్చేసిన రాష్ట్ర వర్నర్ తమిళసైని చందుర్తి జడ్పీటిసి నాగం కుమార్ శాలువాతో సన్మానించారు. వేములవాడలో జరుగుతున్న బతుకమ్మ త్సువాలను జడ్పీటిసి గవర్నర్‌కు వివరించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి

**చందుర్తి, ప్రభాతవార్త :**

చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వైస్ ఎంపీపీ అబ్రహం ఆధ్వర్యంలో



గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజి కలలుగన్న గ్రామస్వరాజ్యం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, కోఆప్షన్ సభ్యులు కమలాకర్, ఏపీవో రాజయ్య, నాయకులు బైరగోని రమేష్, మాదాసు ప్రసాద్, వేల్పుల దేవస్వామి, మల్లయ్య, మహేష్, మనోహర్ పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా బతుకమ్మ వేడుకలు



**మల్యాల, ప్రభాత వార్త:**

బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, చిన్నారులు వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మల్యాల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా మరోవైపు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో కూడా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పాక సురేష్ కుమార్



ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, మహిళలు ఉల్లాసంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంతో పాటు మండలంలో 26 గ్రామాల్లో ఆదివారం 153వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో, రెవెన్యూ పరిశీలకుడు రవి, జిల్లా ఎంపిటిసిల సఘం అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డి, గ్రామ పంచాయితీలో సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





## ప్రతిభ కనబర్చిన రాచర్ల వేదస్యకు అభినందనల వెల్లువ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తేది 26.09.2022 నుండి 30.09.2022 వరకు జరిగిన శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో



ఆంధ్రప్రదేశ్ నందు పొదిలి, కనిగిరి, ఖంభం, అద్దంకి, తుడిమెట్లలో జమ్మికుంటకి చెందిన చిన్నారి రాచర్ల వేదస్య పాల్గొని ప్రతిభ కనబరిచి పలు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తపస్వీ డాన్స్ అకాడమీ గురువులు డాక్టర్ శ్వేతా, కరీంనగర్, హుజురాబాద్ పిల్లలు పాల్గొన్నారు. అందులో జమ్మికుంటకి చెందిన వేదస్యకి అవకాశం కల్పించిన తల్లిదండ్రులు రమ్యశ్రీ రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే న్యూ మిలినియం స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ్ రెడ్డి, చైర్మన్ తిరుపతి రెడ్డి, వేదస్యని అభినందించారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

**వీణవంక, ప్రభాత వార్త:**

గాంధీ జయంతిని పురస్కరించుకుని వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి రెడ్డితో పాటు మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా నేతలు నర్సింహా రాజు, పెద్ది మల్లారెడ్డి, గౌతం రెడ్డిలతో 20 మంది పాల్గొని సున్నం వేశారు. దీనికి ముందు అదే గ్రామంలో గాంధీజీ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డితో పాటు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి హెచ్‌పి గ్యాస్ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రానికి చెందిన దాసారపు ఓదెలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి మృతుని కుటుంబానికి 5వేల రూపాయలు పంపించగా తమ నాయకులైన కో ఆప్షన్ మెంబర్ హమీద్, మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, నేతలు అమృత ప్రభాకర్, లోకేష్, వంశీతో పాటు తదితరులు బాధితునికి కుటుంబానికి రూపాయలు అందించారు.



## డైయిరీ సభ్యులకు బోనస్ పంపిణీ

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ ఇన్స్టిట్యూట్ కొత్తగట్టు పాల డైయిరీ



ఆధ్వర్యంలో 2,31,000రూపాయల బోనస్ డైయిరీ సభ్యులకు 2021 ఏప్రిల్ నెండి 2022 మార్చి వరకు బోనస్‌ను కరీంనగర్ డైయిరీ చైర్మన్ రాజేశ్వర్ రావు సూచన మేరకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైయిరీ అధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ సంపత్ రెడ్డి, నూనె రాజిరెడ్డి, కామిడి సాంబశివ రెడ్డి, ఉప్పుగల్ల రాజిరెడ్డి, తీగల సంపత్, కత్తరమల్ల చంద్రయ్య, సెక్రటరీ రాజిరెడ్డి, టెస్టర్ తిరుపతి, డైయిరీ సభ్యులు పాల్గొన్నారు.

## రుద్రరాజును అభినందించిన అడ్వకేట్ జనరల్

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

సౌత్‌జోన్ లెవల్‌లో కొత్తపల్లి మున్సిపల్ అవార్డు పొందిన సందర్భంగా కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజును తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్



బండ శివానంద ప్రసాద్ అభినందించారు. ఆదివారం పట్టణంలోని దుర్గామాత ఆలయంలో జరుగుతున్న పూజలో తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ బండ శివానంద ప్రసాద్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. సత్యనారాయణ స్వామి గుడి ఆవరణలో నాలుగు హైమాక్స్ లైట్లను తాను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన లైట్లను అడ్వకేట్ జనరల్ బండ శివానంద ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తహశీల్దార్ చిల్లా శ్రీనివాస్, అడ్వకేట్ జనరల్ బండ శివానంద ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తహశీల్దార్ చిల్లా శ్రీనివాస్ అడ్వకేట్ జనరల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాసాల రమేష్, నాయకులు బండ గోపాల్ రెడ్డి, స్వర్గం నర్సయ్య, జేరిపోతుల శ్రీకాంత్, వేముల శేఖర్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## దుర్గాదేవి ఉత్సవాలలో మహా అన్నదానం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వద్ద, కుర్మావాడలో అదే విధంగా మండలంలోని దేశాయిపల్లిలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి ఉత్సవాలలో భాగంగా ఆదివారం పై గ్రామాల్లో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి తల్లిదండ్రులైన ప్రముఖ వ్యాపారవేత్త పాడి సాయినాథ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఎస్ఐ శేఖర్ రెడ్డి, సర్పంచులు నీల కుమార్, జ్యోతి సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ భానుచందర్‌లతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

**బోనాల ఉత్సవాలలో ఎంపిపి....**

వీణవంక మండలం గంగారం గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం బోనాల వేడుకల్లో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మండల ఎంపిటిసి సంఘం అధ్యక్షులు వీరారెడ్డి, ఉప సర్పంచ్ సాయిరెడ్డితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:**

మండలంలోని దుర్శేడ్ గ్రామంలో ఆదివారం గాంధీ జయంతిని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుర్శేడ్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాజుల వెంకటమ్మ మాట్లాడుతూ..... సత్యం, అహింస అనే ఆదర్శాలను ఆయుధాలను చేసుకున్న మహనీయుని జీవితం కేవలం సందేశం మాత్రమే కాదు మనందరికి ఆదర్శం అని అన్నారు. గ్రామ ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్‌మెంబర్ మురళీ, సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య, కారోబార్ మురళీ, గాజుల కిరణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో....**

కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయంలో మహాత్మ గాంధీ 153వ జయంతి ఉత్సవాలను, అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వాసాల రమేష్, చింతల సత్యనారాయణ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్లు చెట్టుపల్లి ప్రభాకర్, టిఆర్ఎస్ నాయకులు స్వర్గం నర్సయ్య, ఎస్‌కె. బాబా, వేముల శేఖర్, కట్ల సుధాకర్, ఎస్‌కె మునవర్ ఖాన్, రుద్రవరం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మల్యాల పంచాయితీలో ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు

**మల్యాల, ప్రభాత వార్త:**

జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని ఆదివారం మల్యాల మేజర్ గ్రామ పంచాయితీలో సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన పంచాయితీ భవనం ముందు ఏర్పాటు చేసిన మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆసం శివకుమార్, మల్యాల గ్రామ పంచాయితీ ఈవో గుండేటి రవీందర్, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**మల్యాల మండల పరిషత్‌లో....**

మల్యాల మండలం పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టుపల్లి సుదర్శన్, పంచాయితీ అధికారి తాడూరి వాసవి, ఎంపిడివో శైలజ, మండల ఇంజనీర్ ఇబ్రహీం, మండల సూపరింటెండెంట్ నాగరాజు, నాయకులు ఆసం శివ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ జయంతి సందర్భంగా అహింస ధాన్యం ర్యాలీ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం జమ్మికుంట పట్టణంలో ధ్యాన గురువు, పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూవ్‌మెంట్ వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య మార్గదర్శకంతో సీనియర్ పిరమిడ్ మాస్టర్స్ చింత అనిల్, నాగరాజు, రాజేష్ ఆధ్వర్యంలో అహింస - ధ్యానం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్స్ రామకృష్ణారెడ్డి ప్రవీణ్‌లు మాట్లాడుతూ.... ధ్యానం శాఖాహారంతో ఆరోగ్యం ఆత్మజ్ఞానం, ముక్తి లభిస్తుందని, 5 సంవత్సరాల పిల్లల నుండి ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలన్నారు. శాఖాహారం మార్గంలో ఉండాలని " హింస చోదో - హంస పకడో " " జీవహింస - మహాపాపం ", ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస " అని నినాదంతో జమ్మికుంట మెయిన్ రోడ్ లో ర్యాలీ చేశారు. పిరమిడ్ మాస్టర్స్ రామకృష్ణారెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీదేవి, శోభా, కృష్ణావేణి, బిక్షపతి, సాయికిరణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో ఖాదీ బండారు ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కెన శ్రీలత సత్యం, ఎంపిటిసి మర్రి మల్లేశం, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత గాంధీ జయంతి వేడుకలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో జాతిపిత మహాత్మ గాంధీ 153వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి జాతిపితకి ఘన నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు పింగిళి రాకేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సజ్జు, మాజీ పట్టణ ఉపాధ్యక్షులు, బుర్ర కుమార్, చిట్యాల శ్రీనివాస్, జపాన్ నియా, ఎండి. నయన్ పాషా తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా



ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ దుర్గా మాత సేవా కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గామాత అమ్మవారు

**-- శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చండీయాగం**

**-- చండీయాగంలో పాల్గొన్న కౌన్సిలర్ శ్రీపతి నరేష్ దంపతులు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

హౌసింగ్ బోర్డ్ కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్గామాత దేవి సరస్వతి అమ్మవారిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహా చండీయాగం నిర్వహించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో శరన్నరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన చండీయాగంలో స్థానిక 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ స్వర్ణలత దంపతులు యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



# నిర్మల్ వార్త

# గ్రామీణ వైద్యుల సేవలు విస్మరించం: ఎమ్మెల్యే

ముథోల్,ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపిల సేవలు విస్మరించమని ముథోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పేర్కొనానరు. ఆదివారం భైంసా మండలంలోని దేగాం గ్రామంలో ఆర్ఎంపి.పిఎంపి అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు ఆశమొల్ల మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రథమ చికిత్స అందిస్తున్న ఆర్ఎంపి,పిఎంపిలపై ప్రభుత్వం నిషేధించే అవకాశం లేదన్నారు. ఆర్ఎంపి,పీఎంపిలకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం నిబంధనలకు అరుగుణంగానే వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



దుర్గా దేవి పూజల్లో పాల్గొన్న భక్తులు

## ఘనంగా దుర్గాదేవి నవరాత్రి వేడుకలు

ముథోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముథోల్ లోని ధోబిగల్లీ ప్రతిష్టించిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతీరోజు, ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ధోబిగల్లీలో గల త్రిగునాంబిక దుర్గాదేవి వద్ద హిందూ ఉత్సవ సమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిగునాంబిక దుర్గామాత ఆధ్వర్యంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఉత్సవ సమితి అధ్యక్షులు అనిల్, ఎంపిటిసి దోపోజి భూమేష్, గౌరవ అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, నాయకులు రోళ్ల రమేష్, అధ్యక్షులు బాలాజీ ఉపాధ్యాక్షుడు, గంగాధర్, సభ్యులు దశరథ్, రమేష్, జీవన్, కోరి పోతన్న, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పోటీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని పర్యావరణ పరిరక్షణ, శిక్షణా పరిశోధన సంస్థ మరియు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సంయుక్తంగా గత సెప్టెంబర్ 16న ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజేంటేషన్ పోటీలకు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సి తృతీయ సంవత్సరం విద్యార్థులు కె. ప్రమోద్, నక్క అక్షయ ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతికి సెంపికైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి. లక్ష్మీనర్సింహం తెలిపారు. వీరికి త్వరలో సదరు సంస్థ నుండి బహుమతులు ప్రధానం చేయబడతాయని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు వి.దేవేందర్‌ని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా అభినందించారు.





### తిర్యాని పోలీసుల ఆధ్వర్యంలో

## రోడ్డుకు మరమ్మతులు

తిర్యాని,ప్రభాతవార్త

తిర్యాని నుంచి మాదారంకు వెళ్ళే ప్రధాన రోడ్డుకు ఆదివారం తిర్యాని పోలీసుల ఆధ్వర్యంలో ట్రాక్టర్ అసోసియేషన్ సహకారంతో రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్బంగా తిర్యాని ఎస్సై చుంచు రమేష్ మాట్లాడుతూ రోడ్డు గుంతల మయమై ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతన్న నేపథ్యంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా తిర్యాని మండల ట్రాక్టర్ అసోసియేషన్‌తో పాటు గ్రామస్థుల సహకారంతో రోడ్డుపై ఉన్న గుంతలను ఇసుకతో పూడ్చుడం జరిగిందన్నారు. ఈ మరమ్మత్తుల పనులకు స్వచ్ఛందగా ముందుకు వచ్చిన ట్రాక్టర్ అసోసియేషన్,గ్రామస్థులను ఆయన అభినందించారు.



రోడ్డుకు మరమ్మత్తులు చేపడుతున్న దృశ్యం

## ఎస్పీయం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దేవి నవరాత్రి వేడుకలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

సిర్పూర్ పేపర్ మిల్లు (ఎస్పీయం) వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్పీయం గ్రౌండ్‌లో దేవి నవరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజు భక్తులకు వివిధ రకాల ప్రసాదం ఏర్పాటు చేయడంతో పాటు భక్తుల కోరిక మేరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు గుస్సాడి ,రెండో రోజు చంద్రాపూర్ ఆర్కెస్ట్రా, మూడో రోజు డ్యాన్స్, నాల్గవ రోజు బతుకమ్మ, ఐదవ రోజు కరీంనగర్ ఆర్కెస్ట్రా, ఏర్పాటు చేయడం జరుగుతుందని వైస్ ప్రెసిడెంట్ ఆనంద్‌కుమార్ మిశ్రా, జిఎం గిరి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని అన్నారు.





## ఘనంగా జాతిపిత జయంతి ఉత్సవాలు

ముథోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముథోల్ పాటు వివిధ గ్రామాల్లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు కళాశాలలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతిపత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ యువత మహాత్ముని అడుగజాడల్లో నడవాలని పేర్కొన్నారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులతో కలిసి పిచ్చి మొక్కలను , చెత్తాచెదారాన్ని తొలగించి శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, ఎంపీడీఓ సురేష్ బాబు, సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, డిప్యూటి తహసీల్దార్ ఎండి ఆసిఫ్, కో-ఆప్షన్ సభ్యుడు ఖలీద్, గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు చాత రాజు దుర్గా ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దాం

### - బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గడ్వాలే

ముథోల్,ప్రభాతవార్త

ప్రపంచానికి శాంతి, అహింసాయుత మార్గం బోధించిన గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దామని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గడ్వాలే సూచించారు. ఆదివారం ముథోల్ మండలంలోని తరోడా గ్రామంలో బీఎస్ఐ ఆధ్వర్యంలో వర్షావాస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బోధిసత్వుడు ఎలా అయ్యారు. అనే అంశంపై ఉపాసకులను ఉద్దేశించి మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. బుద్ధుడి బోధనలు అనుసరించడం వల్ల మానసిక ప్రశాంతత పొందవచ్చుని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విబిఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గంగాధర్ జాడే, సర్పంచ్ శ్వేతా రవికరణ్ గౌడ్, ఎంపిటిసి గంగాధర్, బిఎస్ఐ ప్రధాన కార్యదర్శి మెట్టు గంగాధర్, సంస్కార్ విభాగ ఉపాధ్యాక్షుడు వాగ్మరే నారాయణ, సంరక్ష విభాగ ఇంచార్జి కెర్బా వాగ్మరరే, జిల్లా కమిటి సభ్యులు కలెవర్ శంకర్, పండిత వాగ్మరే, సాగర్ బాయి కలెవర్, కల్పన గడపాలే, కుభీర్ మండల అధ్యక్షుడు రాముల్ ఎడగే, లోకేశ్వరం మండల అధ్యక్షుడు దిలీప్ కదం, ముథోల్ అధ్యక్షుడు గంగాధర్ శృంగారె, ఉపాధ్యాక్షుడు చందనే గంగాధర్, రామచందర్ జంగ్మే, భైంసా పట్టణ కార్యదర్శి పాండుగరంగ జాదవ్, ఉపాసకులు అశోక్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# గని ప్రమాద మృతుని వారసుడికి ఉద్యోగం కల్పించాలి

### కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెకైనా సిద్ధం: కార్మిక సంఘాల నాయకులు

**నస్పూర్, ప్రభాతవార్త**



గత ఏడాది శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3 గని ప్రమాదంలో మృతి చెందిన ఒంటెల కృష్ణారెడ్డి కుమారుడికి వయస్సుతో సంబంధం లేకుండా బేషరతుగా ఉద్యోగం కల్పించాలని, లేని పక్షంలో సమ్మెకైనా సిద్ధమని సింగరేణి జాతీయ కార్మిక సంఘాల నాయకులు వెల్లడించారు. ఆదివారం ఏఐటియుసి, హెచ్ఎంఎస్, సిఐటియు, బిఎంఎస్ నాయకులు ఒంటెల కృష్ణారెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డితో కలిసి నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ గని ప్రమాదం జరిగిన తర్వాత మృతుని కుమారుడికి ఉద్యోగం కల్పిస్తామని 11 నెలలు గడిచిన ఉద్యోగం ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. 35 ఏళ్ళ వయో పరిమితి నియామక నిబంధనల్లో ఉందని, అంతేగాని ప్రమాదాలు జరిగినప్పుడు ఆ నిబంధన పాటించరాదని, గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల వారసులకు రిక్రూట్‌మెంట్ పాలసీ వర్తించదని అన్నారు. సింగరేణి డైరెక్టర్లు తక్షణమే స్పందించి వయస్సు నిబంధనను సడలిస్తూ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసి ఒంటెల శ్రీనివాస్ రెడ్డికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒంటెల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి తనకు ఉద్యోగం కల్పించాలని వేడుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కె.వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, కొట్టె కిషన్ రావు, మోతుకూరి కొమురయ్య, హెచ్ఎంఎస్ నాయకులు రియాజ్ అహ్మద్, జీవన్ జోయల్, సారయ్య, అనిల్ రెడ్డి, కొమురయ్య, సిఐటియు నాయకులు టి.రాజారెడ్డి, వెంకటస్వామి, భాగ్యరాజ్, శంకర్, చంద్రశేఖర్, రాజేందర్, బిఎంఎస్ నాయకుడు యాదగిరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహాత్మకమైన ఆకస్మిక తనిఖీలు





**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :**

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్ గారి పర్యవేక్షణలో నీల్వాయి ఎస్సై నరేష్, కోటపల్లి ఎస్సై వెంకట్ తమ సిబ్బందితో టిఎస్ఎస్‌పి సిబ్బందితో కలిసి వారి పోలీస్‌స్టేషన్ పరిధులలోని ఒడ్డుగూడం వేమనపల్లి శివారులోని ఫెర్రీ పాయింట్స్ బ్రిడ్జిలను, కల్వర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎదులబందం గ్రామం శివారు అటవీ ప్రాంతంలో ఆకస్మికంగా టాక్టికల్ వాహనాల తనిఖీలు నిర్వహించి ఆ మార్గాలలో వెళ్ళే వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేసి వారు ఎక్కడ పని చేస్తున్నారు. ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్తున్నారు, ఎక్కడ నివాసం ఉంటున్నారని వివరాలను సేకరించడం జరిగింది. సరైన వివరాలు తెలుపనటువంటి అనుమానస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించడం జరిగింది. ఈ సందర్భంగా వేమనపల్లి, కోటపల్లి ఎస్ఐ లు మాట్లాడుతూ... ప్రతిరోజు ఆకస్మిక తనిఖీలు, ఆర్ఒపి, ఏరియా డామినేషన్ నిర్వహించడం జరుగుతుందని, అదే విధంగా మీ నివాస ప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని, సమాచారం అందించినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నస్పూర్, ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నస్పూర్ మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ సత్యం, అహింస గాంధీజీ నమ్మె సిద్ధాంతాలని, ప్రజలు గాంధీజీని జాతిపిత, మహాత్ముడని గౌరవిస్తారని అన్నారు. గాంధీజీ చూపిన మార్గం ప్రతి ఒక రికి ఆదర్శమని అన్నారు. బ్రిటీష్ పాలకుల నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో గాంధీజీ పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి.రమేష్, కౌన్సిలర్లు బౌతు లక్ష్మి, గంగా, బెడిగే లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి

### - సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్, పిపి) ఎన్. బలరాం



**నస్పూర్, ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్, పిపి) ఎన్. బలరాం పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఉపరితల గని ఎయిర్ శాఫ్ట్ బండ్‌పై 500 మొక్కలను సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం నాటారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి మాట్లాడుతూ వృక్ష ప్రేమికుడైన బలరాం శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటి వరకు పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారని, సంస్థ డైరెక్టర్‌గా ఉన్నత స్థాయిలో ఉన్న బలరాం స్వయంగా 14,500 మొక్కలు నాటడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు డైరెక్టర్ సుధాకర్, తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్వోటు జియం గోపాల్ సింగ్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ ఆఫీసర్ ఏ.రాజేశ్వర్ రెడ్డి, డిజియం (పర్సనల్) పి.గోవింద రాజు, గని మేనేజర్లు రవి కుమార్, నాగన్న, బ్రహ్మాజి, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, ఉపరితల గని రక్షణాధికారి పేరా రెడ్డి, ఇంచార్జ్ ఎన్విరాన్‌మెంట్‌ల్ ఆఫీసర్ హనుమాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల వార్త



# త్రినేత్ర దుర్గా మండలి వద్ద ప్రత్యేక పూజలు

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ పట్టణంలోని త్రినేత్ర ఆలయంలో త్రినేత్ర దుర్గా మండలి వద్ద దుర్గామాతకు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలు, దుర్గా పూజ వేడుకలకు మున్సిపల్ కౌన్సిలర్ వలీ అందించిన 10116 రూపాయలను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి చేతుల మీదుగా కమిటి సభ్యులకు అందజేశారు. అనంతరం కమిటి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి దుర్గామాత ఉపవాస దీక్షలో ఉన్న కమిటి సభ్యులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# గల్లంతైన ఇద్దరు బాలికల మృతదేహాలు లభ్యం

**కెరమెరి,ప్రభాతవార్త**





శనివారం బట్టలు ఉతికేందుకు వెళ్లి వాగులో గల్లంతైన అక్కాచెల్లెల విషాధ ఘటన కెరమెరి మండలం దేవాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. అక్క ఆర్తి (18) మృతదేహం శనివారం లభించగా చెల్లె మృతదేహం కోసం ఆదివారం సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టారు. దేవాపూర్ గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో చెల్లి మల్లీశ్వరి (15) మృతదేహం లభించింది. ఆదివారం ఎస్ఐ వెంకటేశ్వర్, తహసీల్దార్ సమీర్ హైమద్‌ఖాన్, ఎంపిపి పెందూర్ మోతిరాం పర్యవేక్షణలో రోజంతా గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టిన శనివారం ఒకరి మృతదేహం లభించలేదు. వాగులో సుమారు మూడు కిలో మీటర్ల వరకు గాలించిన ఆచూచి లభించలేదు. గాలింపు చర్యల్లో భాగంగా టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాథోడ్ ఉత్తమ్ నాయక్, మండలంలోని పూనగూడ సమీపంలో లోతైన మడుగులో గాలింపు చేపట్టగా మృతదేహం వెలికి తీశారు. గాలింపు చర్యల్లో సాంగ్వీ సర్పంచ్ జగన్నాథ్‌రావు, భీంరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**పెంబి,ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనులకు ఇచ్చిన మాట ప్రకారం 10శాతం రిజర్వేషన్‌ల హామీని నెరవేర్చినందుకు పెంబి మండలంలోని ఇటిక్యాల తండా గ్రామ గిరిజనులు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంపి మాజీ ఛైర్మన్ పుప్పాల శంకర్, తెరాస మండల అధ్యక్షుడు సల్ల నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు విక్రమ్‌నాయక్, విలాస్,నాయకులు సొన్న రాజేందర్, బోరె శేఖర్, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజనులు





## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# ఘనంగా గాంధీ జయంతి

**కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంతో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీజీ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుడు జాతిపిత మహాత్మాగాంధీ ప్రతీ ఒక్కరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహానీయుడు గాంధీజీ అని కొనియాడారు. ప్రపంచశాంతికి మార్గదర్శి అయిన మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని యువతరం ముందుకు వెళ్లాలన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, షెండె చంద్రయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సుద్దాల రాజు, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సుంకె అశోక్, కారోబార్ మహేష్, ఐకేపి వీఓఏ అదె తిరుపతి, గ్రామ పెద్దలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**తిర్యాని,ప్రభాతవార్త;**

తిర్యాని మండలంలో ఆదివారం జాతిపిత మహాత్మ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మండల విద్యాధికారి ఎం వెంకటేశ్వర స్వామి, మండల విద్యాశాఖ ప్రత్యేక అధికారి సెడ్మకి రాము లు మాట్లాడుతూ మహత్మ గాంధీ అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్యాన్ని సాధించి అహింసా మార్గంతోనే ఎదైనా సాధించవచ్చని నిరూపించారన్నారు. ప్రతి ఒక్కరు మహాత్ముని ఆశయాలకు కృషి చేయాలని వారు కోరారు.

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త**

స్వాతంత్ర్య ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన మహానీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అడుగుజాడ్లో ప్రతీ ఒక్కరు నడవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కాగజ్‌నగర్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపనకు ప్రతీ ఒక్కరు కృసిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, వ్యాపారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**పెంబి,ప్రభాతవార్త**

గాంధీ జయంతి సందర్భంగా పెండి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పూర్ణచందర్‌గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ సేవలను స్మరించుకుని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణచందర్‌గౌడ్, వార్డు మెంబర్ గోదూరి సరోజ, చెన్నూరి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, కారోబర్ జగన్నాథం, టీఏలు సురేష్, గంగాధర్, అంజయ్య,మనోహర్, పీల్డ్ అసిస్టెంట్ గోపి, తదితరులు పాల్గొన్నారు.







## మినీ గ్రంథాలయాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

**కెరమెరి,ప్రభాతవార్త**

పాఠశాల అభివృద్ధి కోసం సావర్‌ఖేడ గ్రామంలో కృషిచేస్తున్న తీరు దేశానికి ఆదర్శనీయమని అదపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి అన్నారు. ఆదివారం మండలంలోని సావర్‌ఖేడ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధి కోసం ప్రధానోపాధ్యాయుడు దంపతుల సేవలు అభినందనీయమని, పాఠశాలలో సాధించిన విజయాలను డాక్యుమెంట్ రూపంలో తయారు చేస్తానన్నారు. పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు వివిధ గురుకులాల్లో సీట్లు సాధించడం యావత్ ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శమన్నారు. ప్రదానోపాధ్యాయుల భార్య వాణి ఉచిత సేవలను కొనియాడారు. విద్యార్థులకు సేవాభావంతో విద్యనందించడం తమ పిల్లలను సైతం అదే పాఠశాలలో చదివించడం స్ఫూర్తిదాయకమి కొనియాడారు. ప్రదానోపాధ్యాయుడు రంగయ్య ఆశయాలను నెవరేర్చాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో చదివిన 100 మంది విద్యార్థులు వివిధ గురుకులాల్లో ప్రవేశాలు పొంది గ్రామంలో లాక్‌డౌన్ కాలంలో ప్రతీ ఇంటిని పాఠశాలగా మార్చిన ఘనత రంగయ్య ఉపాధ్యాయుడికి దక్కుతుందన్నారు. పాఠశాలలో ఎఫ్ఎం కార్యక్రమం, షేర్ యువర నాలెడ్జ్ వంటి కార్యక్రమాలను చేపట్టడంతో విద్యార్థులు ఎంతో నేర్చుకోవడం జరిగిందన్నారు. లాక్ డౌన్ సమయంలో ఇళ్లలో విద్యార్థులను కూర్చోబెట్టి విద్యాబుద్ధులు అందించడం అభినందనీయమని అన్నారు. పూర్వ విద్యార్థులతో పాటు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినులు ఐఏఎస్‌లు కావాలని సూచించారు. గ్రామంలో నాలుగు లైబ్రరిలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెందూర్ మోతిరాం, సర్పంచ్ కావుడె తులసిరాం, సెక్రటరేట్ అదికారి సత్యనారాయణ మూర్తి, ప్రత్యేక అధికారి ఆడె ప్రకాష్, ఉపాధ్యాయులు,జాడి రమేష్, ధనోరా ఉప సర్పంచ్ సయ్యద్ రిజ్వాన్, పాఠశాల చైర్మన్ నారాయణ, గ్రామ పటేల్ మోహర్లె మల్లు, భరత్‌భూషన్‌లు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓకు సన్మానం

**పెంబి,ప్రభాతవార్త**

ఇటీవల లక్ష్మణచందా నుండి పెంబికి బదిలీపై వచ్చి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్‌రెడ్డిని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ పూర్ణచందర్‌గౌడ్, వార్డు మెంబర్‌లు శాలువాతో ఘనంగా సత్కరించారు. మండల అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణచందర్‌గౌడ్, వార్డు మెంబర్ గోదూరి సరోజ, చెన్నూరి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, కారోబర్ జగన్నాథం, టీఏలు సురేష్, గంగాధర్, అంజయ్య,మనోహర్, పీల్డ్ అసిస్టెంట్ గోపి, తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎంపీడిఓ సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్

## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**- పాల్గొన్న జడ్పి చైర్మపర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే సతీమణి రమాదేవి**

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయం, కన్యాక పరమేశ్వరి ఆలయం, విజేత ఆసుపత్రి పద్మశాలీ భవన్‌లో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో జిల్లా జడ్పి చైర్మపర్సన్ కోవలక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో దుర్గా మాతకు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవిలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ చక్రపాణి, కమిటి సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.



## వైభవంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

**- ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**



**నస్పూర్, ప్రభాతవార్త**

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జయశంకర్ కాలనీలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, తెరాస పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, 1వ వార్డు కౌన్సిలర్ బండి పద్మ, 22వ వార్డు కౌన్సిలర్ వంగ తిరుపతి, కమలాకర్ రావు, దుర్గామాత ఉత్సవ నిర్వాహకుడు బొంగోని రాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

గుజరాత్ రాష్ట్రంలో సామాన్యునిగా పుట్టి శాంతి, అహింస అనే ఆయుధాలతో తెల్లదొరలను తరిమి కొట్టి జాతిపితగా పేరుగాంచి దేశ ప్రయోజనాల కోసం తన జీవితాన్ని అర్పించిన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 153 వ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు.

**మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో :**

ఇల్లందకుంట మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సరిగొమ్ముల పావని అధ్యక్షతన మహాత్మా గాంధీ 153 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గాలు భారతీయులకే కాక యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని అందుకే ఆయన మహాత్ముడయ్యాడని కావున అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆ మహాత్ముడిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిల ఫోరం అధ్యక్షులు



మోటపోతుల ఐలయ్య, ఇన్‌చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, కంప్యూటర్ ఆపరేటర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

**మండల పోలీస్టేషన్‌లో :**

ఇల్లందకుంట మండల పోలీస్టేషన్‌లో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 153 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తోట తిరుపతితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**రాచపల్లి గ్రామంలో :**

ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ ఆశయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చిదురాల నగేష్ గుప్తా ఆధ్వర్యంలో గాంధీజీ 153 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. తదుపరి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూస ఆదిలక్ష్మి, వార్డు సభ్యులు చిదురాల నగేష్ గుప్తా, బండ సతీష్, రంగారెడ్డి, నాగరాజు, చక్రపాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణారెడ్డి, పంచాయితీ



కార్యదర్శి రాజేశ్వర్‌రావు, అరెల్లి రామచంద్రం, మల్లేష్ యాదవ్, బీరయ్య, బనక చంద్రయ్య, గంగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బుగ్గారం గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా జంగ శ్రీనివాస్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా జంగ శ్రీనివాస్ ,ఉపాధ్యాక్షుడిగా కప్పల శంకర్,ప్రధాన కార్యదర్శి దసర్థి పూర్ణచందర్,కోశాదికారి కళ్లెం నగేష్,కార్యదర్శి కప్పల మల్లేష్,ప్రసార కార్యదర్శి బారతపు రాజశేఖర్,28 కార్యవర్గ సభ్యులుగా ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన వారు మాట్లాడుతూ గ్రామంలో మున్నూరుకాపు సంఘం కొరకు అందరి సహకారంతో సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు,కుల బాందవులు తదితరులు పాల్గొన్నారు.

## పూల కొరకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ సమీపంలోని బోయినికుంట చెరువులో, బతుకమ్మ పండుగ సందర్భంగా పూల కొరకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో పడి ఓ వ్యక్తి ఆదివారం మరణించారు.స్థానికుల వివరాల ప్రకారం ప్రస్తుతం గొల్లపల్లి మండలం మల్లన్నపేట(తిర్మలాపూర్) గ్రామంలో కస్తూరి రవి కుటుంబంతో పాటు నివాసం ఉంటున్నారు.సోమవారం బతుకమ్మ పండుగ సందర్భంగా బుగ్గారం మండలం,గ్రామ సమీపంలోని బోయినికుంట చెరువులోని పూల కోసం తన కుమారుడితో కలిసి వెళ్లారు.ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడగా కుమారుడు గ్రామంలోకి వెళ్లి స్థానిక ప్రజలకు,ప్రజాప్రతినిధులకు సమాచారం తెలుపగా చెరువులో పడి చనిపోయిన మృతుదేహాన్ని బయటకు తీసారు.నీటిలో పడిన చోట నీళ్ల మోటరు ఉన్నట్లుగా,విద్యుత్‌షాక్‌తో చనిపోయినట్లుగా స్థానిక ప్రజల అనుమానం.

## విజయరమణారావు అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ధర్నా

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయం ముందు మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆరెస్టు నిరసనగా కాల్వశ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు కాల్వశ్రీరాంపూర్,సుల్తానాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి నుంచి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల విజయరమణారావు ఓదెల మండలం మడక నుంచి గుంపుల వరకు నూతన రహదారి నిర్మించాలని ఇసుక రీచ్యులను రద్దు చేయాలని పాదయాత్ర సందర్భంగా ఎమ్మెల్యే ఇసుక రీచ్‌ల కాంట్రాక్టర్ల వద్ద డబ్బులు తీసుకొని రీచును నడిపిస్తున్నాడని నేను తీసుకోలేదని ఓదెల మల్లన్నపై ప్రమాణం చేస్తానని సవాల్ విసిరాడని సవాల్ ప్రకారం ఆదివారం వచ్చి ప్రమాణం చేస్తుండగా పోలీసులు అక్రమంగా అడ్డుకొని ఆరెస్టు చేశారని విజయరమణారావు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునీర్,నాయకులు గజనవేన సదయ్య, అల్లం దేవేందర్,బంగారు రమేష్, ఆషాడం సురేష్, రణవేన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడులో గాంధీ జయంతి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చేందుకు బ్రిటిష్ వారితో పోరాడు భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన వ్యక్తులు గాంధీజీ ముఖ్యపాత్ర పోషించారన్నారు. దూళికట్ట,ముప్పిరితోట గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించి అన్ని గ్రామా పంచాయతీ కార్యాలయంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు మాజీ సర్పంచ్ నందిగా రాజనర్సియాలతో పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాసరి అరెస్టుకు నిరసనగా ధర్నా

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఆరెస్టు చేయడానికి ఖండిస్తూ ఎలిగేడు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు,జెడ్పిటిసి వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనర్సయ్యలు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న దాసరి మనోహర్‌రెడ్డిని ఆధారాలు లేని ఆరోపణలు చేస్తు రాజకీయ పబ్బం గడుపుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. తన సచీలతను నిరూపించుకోవడానికి శ్రీ ఓదెల మల్లన్న దేవాలయానికి వెళ్తున్న క్రమంలో పోలీసులు అరెస్టు చేయడానికి ఖండిస్తున్నామన్నారు. ఇసుక రీచ్ టెండర్లలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ముడుపులు తీసుకున్నారని ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. ఆసలేని ఆరోపణలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్న విజయరమణారావుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. విజయరమణరావుకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న జూలపల్లి పోలీసులు ధర్నా నిర్వహిస్తున్న ప్రదేశానికి చేరుకొని వారికి సర్ది చెప్పి జూలపల్లి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,నారాయణపల్లె సర్పంచి మాడ కొండల్ రెడ్డి, ఎలిగేడు సింగిల్విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్‌రెడ్డి,నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, గుడుగుల మహేందర్, నాతరిపోచయ్య, బసంపల్లి రాజేశం, పొన్నాల అనిల్ కుమార్ పెల్లి బాబయ్య, శరత్‌రెడ్డి, వీరశం సమ్మేలతో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

ఎలిగేడు,ప్రభాతవార్త :



జూలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆదివారం గాంధీ జయంతిని పురస్కరించుకొని ఎంపీపీ కూసుమట్ల రమాదేవి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమాదేవి మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు,ఎంపీఓ కిరణ్, ఎపిఓ సదానందంతో పాటు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సవాళ్లను స్వీకరిస్తూ వెళ్తున్న ఎమ్మెల్యేను అరెస్టు చేసినందుకు టిఆర్ఎస్ పార్టీ ధర్నా

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఇచ్చిన సవాళ్లు స్వీకరిస్తూ కాల్వశ్రీరాంపూర్ టిఆర్ఎస్ నాయకులు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి వెళుతుండగా కాల్వశ్రీరాంపూర్ మండల టిఆర్ఎస్ నాయకులు పెగడపల్లి శివారులో ఓదెల మల్లికార్జున స్వామికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకోగా రోడ్డుపై భైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చేసిన సవాళ్లను ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సవాలు స్వీకరిస్తూ ఆదివారం ఓదెల మల్లికార్జున స్వామి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు ఎమ్మెల్యేను అక్రమంగా హౌస్ అరెస్టు చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు చేసిన సవాల్‌ను స్వీకరిస్తూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తన నిజాయితీ నిరూపించేందుకు ఓదెల మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేశారని చింతకుంట విజయమరణారావు ఎమ్మెల్యే ఎదుగుదల ప్రజాదరణ చూసి ఓర్వలేక మడక నుంచి గుంపుల వరకు రహదారి మంజూరైన విజయరమణారావు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజలు త్వరలో బుద్ధి చెబుతారని వారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొట్టే సుజాత రవీందర్, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి






**- జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అన్నారు. ఆదివారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింస, శాంతి మార్గంలో దేశానికి స్వాతంత్ర్య సముపార్జన చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. వారు చూపిన మార్గంలో పయనించి దేశాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి నారాయణ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులున్నారు.

## గాంధీకి నివాళులర్పించిన మంత్రి గంగుల



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీకి రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్, నగర మేయర్ సునీల్‌రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, కార్పోరేటర్ ఐలేందర్ యాదవ్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొని జాతిపితకు పూలమాల వేసి నివాళులర్పించారు.

# పాఠశాలల్లో 5 స్టార్ రేటింగ్ వచ్చేలా కృషి చేయాలి

**- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ - 18 పాఠశాలలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కారం**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డులకు ఎంపికయ్యేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన 18 పాఠశాలలకు సర్టిఫికెట్ ప్రధానోత్సవం చేసి మాట్లాడారు. పాఠశాలల్లో టాయిలెట్స్, వాటర్, హ్యాండ్ వాష్ విషయంలో 5 స్టార్ రేటింగ్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో కోవిడ్ 19 నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్ధన్‌రావు, సెక్టోరల్ అధికారులు అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, కరీంనగర్ ఎంఈవో వేణుకుమార్, ఓవరాల్ కేటగిరీలో 4 పాఠశాలలు, సబ్ కేటగిరిలో 14 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులున్నారు.

## జాతిపిత మహాత్మ గాంధీ చూపిన బాటలో నడవాలి

**- కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సత్యం, శాంతి, అహింసలే ఆయుధాలుగా జాతిపిత మోహనదాస్ కరం చంద్ గాంధీ చూపిన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి, గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ చూపిన బాటలో నడవాలని, సత్యం, అహింసతో ప్రపంచానికి కొత్త దారి చూపిన మహాత్ముడు అని, భారత దేశంకు స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవాల వేడుకల సందర్భంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకంగా గాంధీ జీవితం, ఆచరించిన సిద్ధాంతాల గురించి తెలిసే విధంగా ప్రతి జిల్లాలో గాంధీ సినిమాను ప్రదర్శించడం జరిగిందని తెలిపవారు. వారి అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడిచి దేశాన్ని ప్రగతి పథంలో నడపాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులున్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు స్వీకరించిన జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ విభాగంలో జగిత్యాల జిల్లాకు జాతీయ స్థాయిలో ప్రకటించిన ప్రతిష్టాత్మక అవార్డును ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ జి.రవి స్వీకరించారు. జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ దివాస్ సందర్భంగా న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి శాఖమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఈ అవార్డులను అందజేశారు. కలెక్టర్ వెంట డిఆర్డివో వినోద్, అదనపు డిఆర్డివో, ఇంచార్జి డిపిఓ నరేష్, ఎస్బిఎం కన్సల్టెంట్ హరిణి, చిరంజీవిలు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా మన జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌లో జాతీయ స్థాయిలో రెండవ ర్యాంక్ వచ్చిన విషయం తెలిసిందే. త్రాగునీరు, పారిశుధ్య కేంద్ర మంత్రిత్వ శాఖ, జలశక్తి మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన ర్యాంకింగులలో ఓవరాల్ ఉత్తమ జిల్లా కేటగిరీలో జాతీయ స్థాయిలో 2వ ర్యాంకులో నిలిచిన జగిత్యాలకు ప్రతిష్టాత్మక అవార్డు వచ్చింది. ఈ మేరకు ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ జి.రవి ఈ అవార్డులను అందుకున్నారు.

## మహాత్మ గాంధీజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- తన జీవితమే తన సందేశంగా మార్చుకున్న గొప్ప వ్యక్తి మహాత్మ గాంధీజీ**

**- అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత,అరుణశ్రీ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మహాత్మ గాంధీజీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత,అరుణశ్రీలు పేర్కొన్నారు. ఆదివారం జాతిపిత మహాత్మ గాంధీ 153వ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబరు 2వ తేదినా గుజరాత్ రాష్ట్రంలోని పోర్ బందర్లో ఒక సామాన్య సాంప్రదాయక కుటుంబంలో జన్మించాడని అదనపు కలెక్టర్లు తెలిపారు. జీవితాన్ని సత్యం, అహింసల గురించి తన జీవితమే తన సందేశంగా మార్చుకున్న గొప్ప వ్యక్తి మహాత్మ గాందీజీ అని వారు తెలిపారు. గాంధీజీని నిత్యం స్మరించుకుంటూనే వారి ఆశయాలను ఆచరణలో పెట్టడం వల్లనే మహాత్ముడికి మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. మంచి సమాజం నిర్మాణం కోసమే గాంధీజీ ఎప్పుడు ఆలోచించే వారని వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మహాత్మ గాంధీజి యొక్క జీవితాన్ని గురించి చేసిన పోరాటాల గురించి పాటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధుల ఆశ్రమంలో అమ్మముద్ద కార్యక్రమం

**జాతీయ మానవ హక్కుల కౌన్సిల్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలోని శివగాయత్రి అనాథ వృద్ధుల ఆశ్రమంలో జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అమ్మముద్ద కార్యక్రమంలో భాగంగా ఎన్‌ఎచ్‌ఆర్సీ సంస్థ సభ్యుని కూతురు జన్మదిన వేడుకల్లో భాగంగా ఆదివారం అన్నదానం, పండ్ల పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస రావు మాట్లాడుతూ జాతీయ చైర్మన్ పి.సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు అమ్మముద్ద కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. రాష్ట్రంలోని అనాథ శరణాలయంలో, వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్ల పంపిణి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు బాస మహేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మ్యాడం జలేంధర్, జిల్లా అధ్యక్షులు నక్క గంగారం, జిల్లా కన్వీనర్ కొక్కుల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర అభివృద్ధి ధ్యేయం ఎమ్మెల్యే

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ నిధుల ద్వారా 12 లక్షలతో సీసీ రోడ్లకు సీసీ రోడ్లకు శంకుస్థపన మరియు ఐమాస్ట్ లౌట్ ప్రారంభం చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలను అన్ని విధాల ఆదుకుంటూ సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి, ఎఎంసీ చైర్మన్ కొట్టె సుజాత-రవి, మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, రైతుబంధు మండలాధ్యక్షుడు నిదానపురం దేవయ్య, పిఏసీఎస్ చైర్మన్ గజవెల్లి పురషోత్తం, వైస్ ఎంపీపీ జూకంటి శిరీష-అనిల్, సర్పంచ్ డొంకేన విజయ-మొగిలి, ఎంపీటీసీ రమాదేవి-రాయమల్లు, గ్రామశాఖ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ఎఎంసీ డైరెక్టర్ కుంభం సంతోష్, ఉపసర్పంచ్ తిరుపతి, సిరిపురం శ్రీనివాస్, కుంభం రాజు, శంకర్, తిరుపతి, గ్రామ పాలక వర్గం, తెరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాలు తదితరులు పాల్గొన్నారు.

